# పాము పగ

కాకాని కమల




విశాలమైన ఆ గదిలో మధ్యగా వేసిన పట్టె మంచం మీద భూషణం కాళ్ళు మునగ

అయినా అదురు తగ్గని భూషణంకి ఆపాటికే ఒళ్ళంతా చెమటలు పడుతూంది.

పై తుండుతో మొఖం అద్దుకుంటూ, తడారి పోతున్న పెదాల్ని నాలికతో తడుపుకొంటు "ఒరే! ఈడనే వుండండిరా. ఏడకి పోబాకండిరా..."

అక్కడక్కడ పడివున్న కొండరాళ్ళతో, విపరీతంగా పెరిగిపోయిన ముళ్ళ చెట్లతో – డొంకలతో స్థలం కాలు పెట్టటానికి వీల్లేకుండా వుంది. కూలీలు కొండరాళ్ళని పగల కొట్టి తరలించారు.

ముళ్ళ మొక్కలు నరికి నిప్పు పెట్టారు.

దీసుకుని కూర్చున్నాడు.

దక్షిణంగా వున్న పెద్ద కిటికీని తలుపులు మూసి గట్టిగా బిగించారు....

ఆ గదికి తూర్పు ముఖంగా వున్న ఒకే ఒక్క గుమ్మం తలుపులు మాత్రం బార్లా తెరిచి వుంచారు.

తెరచి వున్న ఆ తలుపులకి గడప వారగా అటు – ఇటు ద్వారపాలకుల్లా ఇద్దరు వస్తాదుల్లాంటి పాలెగాళ్ళు నల్లరాతి శిల్పాల్లా నిల్చుని వున్నారు.

వాళ్ళ చేతుల్లో పెద్ద దుడ్డు కర్రలు వున్నాయి. గడపవారగా వున్న తూములో గుడ్డలు కుక్కి పెద్ద రోకలిబండని అడ్డంగా పెట్టి తూముని మూసేశారు.

భూషణం కూర్చున్న మంచం చుట్టు మంత్రించిన "నల్ల మినుములు" చల్లారు.

మంచానికి కాస్త దూరంగా పాముల నర్సయ్య కొడుకు "నాగులు" చేతిలో నాగస్వరం పట్టుకుని సిద్ధంగా కూర్చున్నాడు.

ఎందుకైనా మంచిదన్న ముందు చూపుతో ఎరుకల వాళ్ళ దగ్గర్నుంచి ఒక ముంగిసని తెచ్చి గది గుమ్మం ముందు స్తంభానికి కట్టేశారు.

భూషణం భార్య అరుంధతి తలారా స్నానం చేసి నాగేంద్రుడి గుడికి వెళ్ళి అభిషేకాలు పూజలు చేయించటంలో నిమగ్నం అయ్యింది

మూడు పొద్దులు నిర్విరామంగా పూజలు చేస్తూ వుపవాస దీక్ష మౌనవ్రతం ప్రారంభించింది.

భూషణంకి ఏ వ్రతం లేదు.

కాని తినబోతే మెతుకు రుచించటం లేదు.

కన్ను మూస్తే నిద్ర రావటం లేదు.

ఘుమఘుమలాడేలా అత్తరు సెంట్లు పులుముకొని నలుగురు వెంట నడుస్తుంటే ఎప్పుడూ పగలబడి నవ్వుతూ తీవిగా రొమ్ము విరుచుకుని తిరుగుతూ హమేషా పూలరంగడిలా వుండే– చిన్న సైజు జమీందార్ లాంటి– భూషణం చిన్నబొయ్యాడు.

ఆయన మొఖంలోని కండరాలన్ని బిగుసుకున్నాయ్ కత్తి వేటుకి నెత్తురు చుక్క రాలనట్లు మొఖం వెలాతెలాబోతూంది గాంధ్రు గాంధ్రు మంటు పులిలా వుండే భూషణందొర పిల్లి అయిపొయ్యాడు.

చీమ చిటుక్కుమన్నా పులిక్కిపడుతూ.... "ఒరేయ్ రంగడూ... ఓరి ఎంకటి. . సూడండ్రా" అని బెంబేలెత్తినట్లు అరుస్తున్నాడు.

"ఈడనే వున్నాం దొరా మీరు ఒల్లకొండి ఏం బయ్యం నేదు" అంటూ గడపవారగా నిల్చున్న రంగడు ఎంకటి మీసాలు మెలేసి గరిడి సాము చేసినట్లు చేతుల్లోని దుడ్డు కర్రల్ని గిరగిరా అటు యిటు తిప్పుతున్నారు.



అంటున్నాడు బేలగా. చేతికున్న తాయెత్తుని సవరించుకుంటు జేబులో వున్న 'వేరు'ని ఒకసారి తీసి చూసుకొని మళ్ళీ జాగ్రత్తగా జేబులో వేసుకుంటున్నాడు.

"ఆ వేరు, తాయెత్తు మీ తాన వున్నంత వరకు మీకేం బయ్యం నేదు అంటున్నా గదా దొరా. ఎందుకంత బెంబేలయితరు" అంటు నాగులు ఓదారుస్తున్నాడు.

"ఏమోరా నాగులు... ఎందుకో గుండెంతా గుబులయితుందిరా" భూషణం గొంతులో మనోవ్యథ. ఎంత ఆదుపు చేసుకున్నా పల్చగా కళ్ళల్లో నీళ్ళు చిమ్ముతున్నాయి.

నిన్న సాయంత్రం నుంచి భూషణం పరిస్థితి ఇలాగే వుంది. రెండు దోసిళ్ళ మందాన పెద్ద పడగతో, సుమారు మూడు బారల పొడవులో అంత లావున నల్లగా నిగనిగ లాడిపోతూ, అప్పుడే కుబుసం విడిచిన తాచు భూషణాన్ని పగ బట్టింది.

* * * * * * *

ఆ ఊరి కంతటికి మోతుబరి రైతు, ఆ ఊరి ప్రెసిడెంటు. మకుటం లేని మహారాజు భూషణం.

భూషణం తండ్రి మాజీ ఎమ్మెల్యే. పదవిలో వుండగానే కీర్తిశేషుడయ్యాడు తండ్రి స్థానాన్ని భర్తీ చెయ్యాలని తహతహ పడుతున్నాడు భూషణం అంతో ఇంతో రాజకీయ పరిజ్ఞానం పలుకుబడి సంపాయించుకున్నాడు. వచ్చే ఎలక్షన్స్‌లో నిల్చోవటానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేసుకుంటున్నాడు.

సుమారు యాభై ఎకరాల మామిడి తోట, పాతికెకరాల మాగాణీకి భూకామందు. ఇందులో సెంటు భూమి కూడా భూషణం పేర్న లేదు. అంతా పెళ్ళాం పేర్న, కొడుకు పేర్న రాసేశాడు.

అందుకని ఆ మధ్యన ప్రభుత్వం పలుకుబడితో ఊరికి కాస్త వెలుపలగా వున్న మెట్టని– (ఇరవై ఎకరాల పోరంబోకు స్థలాన్ని)– చౌకగా కొన్నాడు.

ఆ స్థలంలో కొత్త పద్ధతులతో వ్యవసాయం చెయ్యాలని ఆలోచన. చేతులో చమురు వున్న వాడు కావటంతో ఖర్చుకు వెనుకాడకుండా కూలీలని పెట్టి స్థలం బాగు చేయించే పని మొదలు పెట్టాడు కూడా.

గోప్పులు, గోతులు పూడ్చారు. అంతవరకు పని సజావుగా జరిగిపోయింది. కాని పొలం మధ్యకి వచ్చేసరికి పని కుంటుపడింది. కూలీలు గునపం ఎత్తటానికి వెనుకంజ వేస్తున్నారు.

కారణం–

పొలం మధ్య ఎత్తుగా చెదలు చెదలుగా లోతైన సొరంగాలతో పేరుకు పోయిన పెద్ద "పాముల పుట్ట" ఒకటి వుంది.

దాదాపు మూడు నాలుగు కుంట్ల స్థలంలో మనిషంత ఎత్తులో ఆ పుట్ట చాలా పెద్దగా... కాస్త భయం కలిగించేలా వుంది.

పిల్లలు లేని స్త్రీలు, నాగదోషం వున్న వాళ్ళు పండగ పర్వదినాల్లో ఆ పాముల పుట్టకి పూజలు చెయ్యటం రివాజు.

అందుకు నిదర్శనంగా ఆ పుట్ట మీద అక్కడక్కడా పసుపు కుంకాలు ఎండిపోయిన పూలు అక్షింతలు, అరిటి పండు ముక్కలు చలిమిడి, చిమ్మిలి ఛాయలు కనిపిస్తున్నాయి.

ఆ పదార్థాల చుట్టు చీమలు పుట్టలుగా చేరి బారులుగా పయనిస్తున్నాయి.

నిజానికి అది చీమలు పెట్టిన పుట్టే.

అందులో పాము వుందో లేదో తెలియదు.

కాని కూలీలు అంతా దాన్ని పాము పుట్టే అనుకోవటం జరిగింది. అందుకే గునపం ఎత్తటానికి వెనుకాడుతున్నారు.

అక్కడికి శంక తీరక దూరంగా చద్ది క్యారేజీలు పట్టుకొని కూలి పన్లకి పోతున్న ఆడంగుల్ని పిలిచి "ఏ మమ్మా! ఇందులో పావు గాని వుందా?" అని అడిగారు కూలీలు

"ఏమో నయ్యా! తెల్వదు. కాని మా గూడెపోల్లం అంతా నాగుల సవితి నాడు పాలు పొయ్యాను ఈడకే వస్తాం" అన్నారు నవ్వుతూ.

దాంతో కూలీల పరిస్థితి అటు – ఇటు అయ్యింది. అంతవరకు ముళ్ళ మొక్కలు నరుక్కుంటూ రాళ్ళని దొర్లించుకుంటు చకచకా పన్లు కానిచ్చిన కూలీలు ఆ పాము పుట్ట దగ్గరకి వచ్చే సరికి గొడ్డళ్ళు దించేశారు. దిక్కులు చూడటం మొదలు పెట్టారు ఎటూ తోచనట్లు....

దూరంగా కాల్వ గట్టు మీద కూర్చుని కొబ్బరి



# వెండితెర వొగ్గనంటున్న రేఖ

ఢిల్లీలోని పారిశ్రామిక వేత్త ముఖేష్ అగర్వాల్‌ను పెళ్లి చేసుకున్న రేఖ తన పెళ్లి నట జీవితానికి అడ్డుకాబోదని ఘంటా పథంగా చెప్తోంది. నాకు 32 సంవత్సరాలే. మరో ఐదు సంవత్సరాలపాటు అగ్రస్థానంలో వుంటానంటోంది. ఆ తర్వాత రిటైరవుతారా అంటే జీవితాంతం నటిస్తానని అన్నదట. అంతవరకు యీమెనే బుక్ చేసుకుంటారన్న గ్యారంటీ ఏమిటో ఈ రేఖా అగర్వాల్‌కి!

బొండం తాగుతున్న భూషణం అది గమనించి "ఏందిరా? ఆ పుట్ట కాడికి వచ్చే సరికి అట్టా ఆగిపోయినారు. తవ్వండ్రి" అంటూ గట్టిగా కేక పెట్టాడు.

కూలీలు చేతులు నలుపుకుంటు "పాము పుట్ట దొరా...." అన్నారు వినయంగా.

"అయితే ఏందిరా "గట్టిగా కసిరాడు భూషణం.

కూలీలు ముఖాలు చూసుకున్నారు.

"అందులో పాము గిట్ట వుంటే పాపం తగుల్తుంది దొరా'గయ్య మన్నాడు భూషణం.

"ఏందిరా పాపం తగిలేది? అయినా అందులో పాము ఎట్టా వుంటుందిరా.... అది చీమల పుట్ట.... తెలుస్తునే వుందిగదరా... తవ్వండ్రి. ఎరా నారిగా... ఎత్తు గెడ్డపార...." అన్నాడు. పులి గాండ్రు మంటున్నట్లు గభాల్న గట్టు మీంచి లేచి కూలీల మధ్యకి వచ్చాడు భూషణం.

ఆ అదురుకి భయంతో చేతుల్లోని గునపాలు పైకి ఎత్తారు కూలీలు.

"ఒరే ఎంకటి.... ముందుగా నువ్వేయ్యరా గెడ్డపార......" అన్నాడు భూషణం ఆజ్ఞాపిస్తున్నట్లు.

భయంతో ఎంకటేసు గభాల్న రెండు చేతుల్తో గునపం పైకెత్తి బలంగా పుట్టమీద పోటు... వెయ్య బొయ్యాడు.

కాని నుదురంతా చెమట పట్టింది. చేతులు వణికాయి.

నిండు నెల్లతో వున్న భార్య "లచ్చిమి" జ్ఞాపకం వచ్చి గభాల్న ఎత్తిన గెడ్డపార కిందకి దించేశాడు.

జావ కారిపోతున్నట్లు పుట్టకేసి చూసి చప్పున అడుగు వెనక్కి వేశాడు.

దొర వుగ్రుడై పొయ్యాడు. మండిపడుతూ–

"ఓరి నీయ..... ఏ మైందిరా నీ కియ్యాళ. మస్తిగాని ఎక్కిందా ఏం?" భూషణం గుడ్లురిమాడు ఎర్రగా చూస్తూ.

ఎంకటి రెండు చేతులు జోడించాడు.

"చమించండి దొరా! మా ఆడది నెల్లు నిండి పొట్టతో బరువుగా వుంది. ఈ పాపం నా సేత సేయించకండి. మా ఆడదానికి అసలే నాగదోసం వుందని కోయదొర చెప్పిండు. అందుకని ఈ పుట్ట కాడకే వచ్చి అది పూజలు సేసింది" నీళ్లు నమిలాడు వెంకటి.

"ఏరా జోగులూ.... ఆడికంటి పెండ్లాం నీళ్ళోసుకుంది. నీ కేమయిందిరా....?"

"ఒద్దు దొరా... దయసేసి ఆ మాట అనమాకండ్రి. నాగదేవత మా ఇలవేలుపు.... పుట్ట తవ్వితే కండ్లు పోతాయని మా అమ్మ అస్తమానం సెప్పుద్ది. ఈ పాపం నా సేత సేయించమాకండి దొరా.... మీ కాళ్మొక్త....."

భూషణం దెబ్బ తిన్నట్లు చూశాడు.

"అంతేరా. జేబులో డబ్బు తీసుకున్నట్టు అవసరం వచ్చినప్పుడు ఐదొందలియ్యి దొరా వెయ్యి ఇయ్యి దొరా అంటు నా తాన డబ్బు తీసుకు పోవటానికే నేను అక్కరకి వస్తాను గాని తీరా నా పనికాడికి వచ్చే సరికి మొగం సాటేసి అడుగు ఎనక్కి వేస్తార్రా? లం.... కొడుకుల్లారా.... నా మాటంటే మీకు కాతరు లేదురా?" వుగ్రుడయిపోతూ పళ్ళు పటపట కొరికాడు భూషణం.

"నీ బాంచెన్... కాల్మొక్త దొరా! అంత మాటనమాకండ్రి. మా నాయన రోగానికి, మా సెల్లి పెండ్లికి అప్పు తీసుకున్న మాట నిజమే. గాని పుణ్యానికి దానంగా తీసుకు పోలేదు గద దొరా.... మా పొలం తాకట్టు పెడితిమి. మిత్తి గడుతుంటిమి. ఎట్లాగయినా ఈ సంకురేత్తిరి లోగా మీ అప్పు సెల్లించెయ్యాలనే మేం తాపత్రయ పడుతుంటిమి. నీకు తెల్వందేముంది దొరా...?"

దొర క్రోధంతో తల ఎగర వేశాడు.

"అంతేరా! మాటలు నేర్చిన కుక్క ఇస్కో అంటే ఇస్కో అంటుంది. ఓడ మీదున్నంత సేపు ఓడ మల్లయ్య. ఓడ దిగినంక బోడి మల్లయ్య. ఇప్పుడు నీకింక నా అవసర మేముందిరా. ఇంగ ఇట్లనే వస్తయ్యి మాటలు" అంటూ భూషణం వెనక్కి తిరిగి తన ప్రక్కనే వున్న పాలెగాడ్ని చూస్తూ "ఒరే నూకరాజు. మీ తమ్ముని సదువుకి డబ్బు అడిగినావు కదరా?"

"అవు దొరా..." వినయంగా చేతులు నలుపు కున్నాడు.

"మిత్తి గిత్తి లేకుండా ఎంత కావాలంటే అంతిస్త. గెడ్డపార ఎత్తి పుట్ట తవ్వరా...." కింద పడ్డ గెడ్డపార తీసి అందించాడు భూషణం.

దొర ఆజ్ఞకి అదిరి పడ్డట్టు గభాల్న చెనకడుగు వేసి బెదిరినట్లు చూశాడు నూకరాజు.

"వామ్మో! ఒద్దు దొరా. నువ్వు నాకు డబ్బు ఇయ్యకున్న నయమే గాని పాము పుట్ట మీద చెయ్యి వెయ్యాలంటే నా ఒంట్లో ఒణుకు వస్తుంది దొరా.... నా వల్ల కాదు" దొర అందించిన గునపం కింద పారేసి తలపాగా విప్పి గట్టిగా ఒక్క దులుపు దులిపి భుజాన వేసుకున్నాడు నూకరాజు.

భూషణం రవరవ లాడాడు. కడుపంతా మండినట్లయ్యింది.

"మీ.... ఏ వయిందిరా మీ కియ్యాల? ఇంత పిరికి సన్నాసెధవలల్లె సస్తా రేందిరా? మొగోళ్లు కొదురా? చీమలు పెట్టిన పుట్టల్ని సూసి భయపడతార్రా? నాలుగు నెల్లుగా ఈడ తిరుగు తుంటిమి... ఇందులో పాము గిట్ట వుంటి మనకి ఒక్కనాడైనా కనిపించక పోయిందిరా?"

"నిజవే గాని మా వల్ల కాద్దొరా?"

"మరి కూలిపనికి కుదిరింది మీరు. మీ వల్ల కాకుంటే ఇంకెవరి వల్ల అవుద్దిరా?"

"ఏమో దొరా మాకు తెల్వదు."

"అవురా! మీ కేటి తెల్వదు. పైసలు గుంజుకోడం మాత్తరం మీకు దెల్సు. పిరికి ఎదవలు మీరు గాని నేను కాదురా. మా తాతల కాలంలో మోకాలి బంటి లోతు బురదలో దిగి ఎగసాయం సేసిన వంశంరా మాది. ఆ గెడ్డపార ఇటు అందుకోండ్రి" భూషణం తాపసంగా మీసం మెలేసి, జారుతున్న గ్లాస్కో పంచె పైకి ఎగ గట్టాడు. పాలెగాడు అందించిన పెద్ద గునపం చేతుల్లోకి తీసుకున్నాడు.

"దొరా! నా మాట ఇనండ్రి. పుట్ట కొట్ట కండ్రి" గంగులు హెచ్చరించాడు.

"కొట్టక ఏం చెయ్య మంటావురా?"

"ఆ జాగా వదిలి మిగతా భూమిలో పండిద్దాం".

"ఏందిరా నీ దిమక్కు గాని కరాబయిందేమిరా ఇయ్యాళ? ఇంత ఇసిత్రంగా మాట్లాడుతున్నావ్? మూడు చెక్కల జాగాలో వున్న ఇంత పెద్ద పుట్టని ఒదిలి ఎగసాయం చెయ్యాలా? ఈ రాళ్ళకి రప్పలకి ఇన్నేసి వేలు పోసి భూమి కొని ఎక్కడికక్కడ పాములని తేళ్ళని జాగా ఒదిలి పెడితే సేసెడిది ఎవసాయం కాదురా... అస్థులమ్ముకుని అడక్క తినాలి...."

"నువ్వు అట్లంటే ఇంక మేం ఏం సెప్పం దొరా?"

"ఏం సెప్పద్దురా! ఈ కాడికి మీరు సెప్పేటోళ్ళు నేను వినేటోడ్ని అయినాను. అయినా మీ చాదస్తం గాని ఈ పుట్టని తవ్వకుండ ఇట్లనే ఒదిలేశామనుకో – రేపట్నుంచి ఎవసాయం పన్లకి సిన్నా పెద్దా తేడాల్లేకుండా కూలీలు వస్తా రు. ఇందులో గనక నిజంగా పాముంటే ఆళ్ళని కరవదంటారా?"

"కరవద్దొరా! దాని జోలికి మనం పోకుంటి అది మన జోలికి రాదు దొరా..." ఆశగా చూశాడు ఎంకిటి.

భూషణం పకపక నవ్వాడు.

"అసలు ఇందులో పాముంటే కదరా! అయినా మీతో వాదులాట పెట్టుకుంటే నాక్కాదు గాని లెగండ్రా.... సన్నాసెదవల్లారా లెగండ్రి...." అంటు తామసంగా రెండు చేతుల్తో గునపం ఎత్తి బలంగా పుట్ట మీద దెబ్బ వేశాడు భూషణం.

చెదలు చెదలుగా పేరుకున్న పుట్ట మన్నంతా గోపురాలుగ విరిగి పెళ్ళలు పెళ్ళలుగా జలజలా రాలి

అంతస్థులు కూలిపోతున్నట్లు ఎత్తుగా వున్న పుట్ట విరిగి పడసాగింది.

ఆ పుట్ట కంతల్లోంచి పెద్ద పెద్ద నల్ల చీమలు, ఎర్రటి రెక్కల గండు చీమలు.... బారులు బారులుగా బయటికి రాసాగాయి.

భూషణం గర్వంగా మీసం మెలేశాడు.

"సూడండ్రా! ఇది సీమల పుట్టంటే ఇన్నారు కాదు..."

"కాద్దొరా! ఒకోసారి పావులు కూడా వుంటయ్యి".

"వుంటే ఏందిరా? వున్నా ఇప్పుడు ఇందులో వుండి వుండదురా! ఏ చెట్లల్లోకో గుడ్ల కోసం పోయివుంటుంది. మనం ఈ పుట్ట తవ్వేసినాం అనుకో. వేరే నెలవు ఎతుక్కుంటుంది. ఆ పాటికే పన్ను ఆపుకున్నాచుంటే ఎట్లరా?" అంటూ రెట్టించిన వూపుతో తామసంగా మళ్ళీ గునపం ఎత్తి పుట్ట మధ్య "ఖంగు" మంటు బలంగా లోతుగా నాటుకునేలా వేశాడు.

అంతే!

భూషణం ఖంగు మని పుట్ట మించి తీసిన గునపంతో పాటే "ఖస్సు" మంటు ఫూత్కారం చేస్తూ దాదాపు రెండు బారల పైగా పొడవున్న నల్లతాచు చివ్వున పుట్టలోంచి బయటికి వచ్చింది.

భూషణం బలంగా వేసిన గునపం దెబ్బ దాని పడగ మీద పడిందేమో..... పడగలోంచి ధారలుగా నెత్తురు సరసరా కారిపోతూంది.

పాము రెండు దోసిళ్ళ మందం వెడల్పుగా పడగ విప్పి భయంకరంగా నోరు తెరిచి నాలికలు బయటికి చాపి "బుస్సు బుస్సు" మంటూ ఫూత్కారం చేసింది.

సర్రున తోక మీద నిలబడి, పడగని ముందుకి విసిరి పుట్టముందు గునపం పట్టుకుని నిల్చున్న భూషణం కేసి మిర్రి మిర్రి చూస్తూ నాలుకలు చాపింది.

ఆ విసురికి భూషణం గభాల్న చేతిలోని గునపం కింద పారేసి కెవ్వు మని కేక పెడుతూ కూలీల మధ్యకి పరిగెత్తాడు.

ఏనుగు తొండమంత లావుతో, రెండు బారల పైగా వున్న పొడవుతో – అప్పుడే కుబుసం విడిచినట్లు – నల్లగా నిగనిగ లాడి పోతోంది తాచు.

నల్లటి దాని పడగ మీద తెల్ల చారలతో నాగముద్ర.

ఆ ముద్ర ప్రక్కనుంచి పడగ మీదుగా మాంసం పెల్లుబికి కంద పైకి వచ్చింది. ఆ కండ లోంచి రక్తం ధారలుగా జారిపోతోంది.

ఆ జారుతున్న రక్తంతో పాము పడగ తడిసి ముద్దయింది. జారిన నెత్తురు బొట్లు జలజలా పుట్ట మీద రాలుతున్నాయి.

విషపు నాలుకలు సాచి రక్తం ఓడుతున్న పడగతో "బుస్సు బుస్సు" మని ఫూత్కారం చేస్తున్న ఆ నల్ల తాచుని చూడగానే భూషణంతో పాటు చుట్టూ చేరిన కూలిజనం కూడా గజగజ వణికి పొయ్యారు.

రెండు చేతులు జోడించి మోకాళ్ళ మీద కూర్చుని "నాగరాజా! సామీ.. మన్నించు తండ్రి... మా తప్పు

# పాము-పగ

కాయి తండ్రి..." అంటూ దణ్ణాలు పెట్టసాగారు.

పుట్టముందు జరుగుతున్న హాహాకారాలని, ఎత్తైన పుట్టమీద తోక చివర నిల్చున్న నల్లతాచుని చూసి చుట్టుప్రక్కల పొలాల్లో పన్లు చేసుకుంటున్న రైతులు కూలినాలి జనం కూడా బిలబిలా పరిగెత్తుతూ పుట్ట ముందుకి వచ్చారు.

ఆ సందడికి... కేకలకి భయపడిందా అన్నట్లు నల్లతాచు 'బుస్సు'మని భూషణంకేసి పడగ విసిరి పగతో ఫూత్కారం చేస్తూ 'జర్రు'మని పుట్టలోకి జారిపోయింది.

మెరుపు మెరిసి మాయం అయినట్లు క్షణంలో... రెప్పపాటులో ఈ సంఘటన జరిగిపోయింది.

అప్పటికే భూషణం నోట మాటరాక పూర్తిగా చతికిల పడిపొయ్యాడు.

నీళ్ళలో మునిగి లేచినట్లు భూషణం వళ్ళంతా చెమటతో తడిసిపోయింది.

తుఫానులో తీగలా మనిషి గజగజ వణికి పోతున్నాడు. పాలెగాళ్ళువచ్చి గభాల్న భూషణాన్ని పట్టుకున్నారు.

"మేం సెప్తే మీరు విన్లేదు దొరా! పాముతో సెలగాట మాడితిరి?" అన్నాడు నారిగాడు పెద్దరికంగా మందలిస్తున్నట్లు.

"ఒరే నారిగా! ఆ ... పా... వు... నన్ను పగబట్టిందిరా?"

"పట్టింది గద దొరా?"

"మరి ఇప్పుడెలాగరా?" బేలగా చూశాడు.

"ఎలాగేవుంది దొరా? పగబట్టిన పాముని ఇడిసిపెడితే శానా పెమాదం అది ఎట్లయిన పగదీర్చుకుంటుంది. ఆ పెయత్నంలో అది అడ్డొచ్చిన వాళ్ళని కూడా కాటేస్తుంది.

"మరి... ఏం జేద్దాంరా?"

"చెయ్యటానికే వుందిదొరా! ఇంత జరిగినాక ఇంక దాన్ని అట్టా ఇడిసి పెట్టకూడదు. నల్గురం గునపాలు పట్టుకొని చుట్టుతా పుట్టంతా తవ్వుతాం.

తక్కిన ఓల్లంతా కర్రలు పట్టుకుని నిల్చుంటారు. పాము బయటికి వచ్చినంక అంతా తలా నాలుగు దెబ్బలు వేస్తే సచ్చి వూరుకుంటుంది. అంతకంటే వేరే మారగం లేదు." అన్నాడు.

"అది ఇంకా ఈడనే వుంటాదిరా. అడుగునుంచి ఏడకో పారిపోయి వుంటాది" అన్నాడు వీరడు.

"ఏడకి పారిపోతుందిలే ఇంతలో... పుట్ట అడుగున నేలమాళిగ దాకా తవ్వుకుంటూ పోతే ఏడనో చిక్కకపోదు."

"అవు అన్నా! ఇంత జరిగినాక దాన్ని సంపకుండా ఒదిలిపెడితే శానా పెమాదం. పన్లమీద నిత్తెం మన పిల్లగాళ్ళు అడోళ్ళు తిరుగుతూ వుంటారు. అది పగతో ఎవుర్ని అయినా కాటేస్తే పెమాదం. ఎంతైనా ఇషప్పురుగాయె..." అన్నాడు వీరడు.

అంతా 'సై' అంటే 'సై' అన్నారు.

ఎలాగూ పుట్ట సగందాకా తవ్వారు.

పాము పగబట్టింది.

అది ఒక్క భూషణాన్నే పట్టిందో లేక అందర్ని పట్టిందో...

ఎవరికి తెలుసు?

పగబట్టిన పాము చాలా పెమాదం.


అందుకే అంతా కల్సి దాన్ని ఎలాగైనా చంపాలన్న నిర్ణయానికి వచ్చారు చివరికి.

నల్గురు పెద్ద పాలెగాళ్ళు తలపాగాలు బిగించి గునపాలు అందుకున్నారు.

తక్కినవాళ్ళంతా చేతుల్లో దుడ్డుకర్రలు పట్టుకున్నారు.


అప్పటికే చుట్టు ప్రక్కల పొలాల్లో పన్లు చేసుకుంటున్న కామందులు, రైతులు, కూలీలు అంతా పుట్ట చుట్టూ పెద్ద గుంపుగా కూడారు.

( 70 వ పేజీ చూడండి)



# పాము పగ

**కాకాని కమల**




(గత సంచిక తరువాయి)

"ఒరే వీరిగా! ఇప్పుడేందిరా దారి?" అన్నాడు జావకారిపోతూ భూషణం.

"ఏ వుంది దొరా! మన జాగరతలో మనం వుండాలి. పాం పగబడితే అది దాని పగ తీర్చుకోందే పాలు కూడా ముట్టదు. ఏ మూల వున్నా ఆ మనిషిని వెదికి మరీ కాటువేస్తుంది. అందులోనూ నల్లతాచు. ఈ పగబట్టిన పాముల కతలు మనం ఎన్ని ఇనలేదు?పాము కాటుకి గుర్రై నురగలు కక్కుకుని సచ్చిపోయిన వాళ్ళని ఎందర్ని చూడలేదు?"

"అంతేనంటావురా?"

"మీకు తెల్వందేముంది? అంతే దొరా"

"మరయితే ఏందిరా దారి?"

"ముందు మనం ఇంటికి పోయి శానా జాగర్తగా వుండాల. పావు మంచంకోడు ఎక్కదంటారు. గనక మీరు మంచం దిగమాకండి. గూడెంలో పాముల నర్సయ్య వున్నాడు గదా? వెంటనే అడ్ని ఏలిపించండి. మిగతాదంతా ఆడే సూసుకుంటాడు.

ఆ తాచు ఎట్లాగైనా మీ తానకి వస్తుంది. కనిపించగానే దెబ్బవేసి చంపెయ్యాలి. అంతదాక నిద్ర పొకూడదు" అన్నాడు వీరయ్య, తన యాభై ఏళ్ళ జీవితానుభవంలో తెల్సిన పాము కథల్ని నెమరు వేసుకొంటున్నట్టు.

భూషణం భయంగా చూశాడు.

"అది నిజంగానే నన్ను పగబట్టిందంటావురా?"

వీరయ్య గభాల్న నడక ఆపి, నాలిక బయటపెట్టి, ముక్కుమీద వేలేసుకున్నాడు. కళ్ళు పెద్దవి చేసి గుండ్రంగా తిప్పుతూ "తప్పుదొరా! అట్లనమాకండి. మీరు ఏసిన గునపందెబ్బ దాని పడగ మీద తగిలి దోసెడు నెత్తురు కారింది. అది బుస్సు

బుస్సు మంటూ నోరు తెరచి కోరలు ఆడిస్తూ మీకేసి ఎట్ల సూసింది? మీ మీదికి– తోక చివర నిలిచి– కోపంగ పడగెట్ల విసిరింది? అది నిక్కచ్చిగ మిమ్మల్ని పగబట్టింది దొరా!''

''అంతేనా?''

''అంతే దొరా? ముందుగాలె మీరు నా మాట వినుంటే ఇంత దూరం రాకపొయ్యేది. పుట్ట తవ్వొద్దు దొరా అంటే తవ్వితిరి. పానం మీదకి తెచ్చుకొంటిరి. ఇగనైనా నా మాట వినుండ్రి. ముందు ఇంటికి పొండ్రి. నేసెప్పినట్టు చెయ్యండ్రి. మీ గండం గట్టెక్కుద్ది.

''అట్లాగేరా! బుద్ధి గడ్డితిని నాగరాజుకి అపచారం సేసినానురా'' అంటూ టపటప రెండు చేతుల్తో లెంపలు వాయించుకున్నాడు భూషణం.

వడివడిగా నడుస్తూ పదిమంది పాలెగాళ్ళతో ఇంటికి వచ్చాడు భూషణం దొర.

తల నుండు విషము ఫణికిని
వెలయంగా తోక నుండు వృశ్చిక మునకున్
తల తోక యనక వుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!''

వసారాలో చాప మీద కూర్చుని బుద్ధిగ్గా తెలుగు వాచకం ముందెట్టుకుని పద్యం వల్లె వేస్తున్న కొడుకుని చూడగానే భూషణంకి చిర్రెత్తు కొచ్చింది.

''ఛట్! నోర్ముయ్ వెధవ కానా.... సస్తుంటి సంధి మంత్రం అన్నట్టు'' ఇంటికి వస్తూనే కొడుకుని కసురుకున్నాడు భూషణం.

తండ్రి గద్దింపుకి భయపడిన ఆరేళ్ళ సీను బేరు మంటు వంటగదిలోకి పరిగెత్తి తల్లిని వాటేసుకున్నాడు.

భర్త గద్దింపు, కొడుకు ఏడుపు చూసిన అరుంధతి బిడ్డని సంజాయిస్తూ దూకుడుగా బయట వసారాలోకి వచ్చింది.

''ఏందయ్యా? పిల్లగాడు బుద్ధిగా కూసుని సదువుకుంటుంటే పనిమాలి వాడ్ని అట్ట గసురుకుంటావ్?'' అంటు రుసరుసగ ఇంకా ఏమో అనబోయిన అరుంధతి తుమ్మల్లో ప్రొద్దుక్రుంకినట్టు – చిన్నబోయిన భర్త మొఖాన్ని, ఆయన వెనకాల వున్న జనాన్ని, వాళ్ళ మొఖాల్లో ద్యోతకమవుతున్న ఆందోళనని చూసి క్షణం అవాక్కుగా అయ్యి గభాల్న ఒక అడుగు వెనక్కి వేసింది.


అయోమయంగా పెద్ద పాలెగాడి ముఖంలోకి చూస్తు– ''ఏమయ్యిందయ్యా! ఏంటి సంగతి? అంత ఇట్లొచ్చారు?'' అంది.

''ఏం గావాలె దొరసాని? దొరని తాచు పగ పట్టింది?'' అన్నాడు.

''ఆ(.....'' అంటు గభాల్న నిరుచుకుని పడిపోయింది అరుంధతి.

ఆ సందడికి లోపల్నుంచి భూషణం తల్లి, చెల్లెళ్ళు పరిగెత్తుకొని వచ్చారు.

బిలబిల్లాడుతూ అరుంధతిని చుట్టు ముట్టి పరిచర్యలు ప్రారంభించారు.



ఇంతలో –

పావుల సర్సయ్యను పిల్చుకురావటానికి వెళ్ళిన పాలెగాడు ఎంకటి పురుకులు పరుగులతో అక్కడికి వచ్చి–

''దొరా! పాముల సర్సయ్య ఇంట్లో లేడు'' అంటూ కేకపెట్టాడు.

గదిలో చొక్కా మార్చుకుంటున్న భూషణం ఆదరాబాదరాగా ఇవతలికి వచ్చి–

''ఇంట్లో లేక ఎక్కడ సచ్చాడ్రా? పావులు పట్టను మొగిలి పుంతలోకి గ్గాని పోయినాడేమో అరుసుకో వద్దురా'' అన్నాడు అసహనంగా.

''లేడ్దొరా! ఆడసలు వూళ్ళోనే లేడు. విషం అమ్ముకురాను పట్నం పోయిండు....''

''ఎవురన్నార్రా?''

''ఆడి పెండ్లామే సెప్పింది దొరా''

''ఆరి లం..... పుట్టి మునిగి పోయినట్టు ఆడికి ఇప్పుడే దొరికిందిరా సమయం?'' అంటు గయ్యిమన్నాడు భూషణం.

''అసలే తాచు పగబట్టింది. ప్రాణభయంతో ఘడియ ఒక యుగంగా వుంది. మంత్రం తంత్రం చేసే ఆ పాముల సర్సిగాడు కూడా సమయానికి ఊళ్ళో లేకుండా పోవాలా? తన కర్మం గాకపోతే?''

తామసంగా కాలు నేలకి తన్నాడు.

''ఇంతకీ ఆ సర్సయ్య ఊర్నుంచి ఎప్పుడు వస్తాడో అదన్నా అడిగినావా?'' అన్నాడు వీరయ్య కలుగ చేసుకుంటూ.

''అడిగినా మావా! వెళ్ళి నాల్గు రోజులైందిట. నిన్నటి రోజునే వస్తానని సెప్పినాడుట. కాని ఎందుకు రాలేదో మరి... రాత్రికి తప్పక రావాలి...'' అంది ఆడి పెండ్లాం.

''అట్లనా! మరి సర్సయ్య కొడుకునైనా పిల్చుకు రాక పొయ్యావ్?''

''సెప్పినా! ఇట్ల మా దొరని పాము పగబట్టింది అని కూడా సెప్పినా! నీ వెనకే వస్తున్నా నడువు అన్నాడు. ఏవో మంత్రం తాయెత్తు అన్ని పట్టుకొని వస్తానని సెప్పినాడు. సరే అని నే పారొచ్చినా'' అన్నాడు.

ఇంతలో –

పావుల సర్సయ్య కొడుకు నాగులు చేతిలో చిన్న మూట, భుజానపాంబూరాతో రావటం చూసి ''అడిగో మాటల్లోనే వచ్చినాడు నాగులు'' అంటూ సంతోషంగా కేకపెట్టాడు.

నాగులు రాకతో భూషణంతో పాటు తక్కిన వాళ్ళకి కూడా కొంత ధైర్యం కలిగింది.

''ఏందిరా నాగులు! మీ నాయన సమయానికి లేకుండా పోయిండు. పొలంలో నల్లతాచు నన్ను పగబట్టిందిరా... పాడై.... ఎట్లనో ఏమో.....'' అన్నాడు గుబులుగా భూషణం.

నాగులు భూషణం మంచానికి దగ్గరగా నేలమీద చతికిల పడుతూ భుజాన వున్న పాం బూరా కింద

పెట్టి, చేతిలో వున్న రకరకాల మూలికలు తాయత్తులు వున్న మూట చూపిస్తూ–

"తాచు కాదు దాని తాత మిమ్మల్ని పగబట్టినా మీకేం గాదు. నేనీడుండగా మీ కేటి భయం నేదు. మీ పానానికి నా పానం అడ్డు..." అంటూ భూషణం పాదాలకి చెయ్యి వేసి ఆ చేతిని నుదుట తాకించుకుని రకరకాల అడివి ఔషధాలు మూలికలు వున్న మూట విప్పసాగాడు.

ఆ మాటతో భూషణంకి కొండంత ధైర్యం వచ్చినట్టు అయ్యింది.

అంతవరకు నిరాశతో కృంగిపోతున్న ఆయన మొఖంలో ఒక్కసారి వెలుగు మెరిసి మాయం అయ్యింది.

మంత్రోచ్చారణతో భూషణం చేతికి "తాయెత్తు" కట్టాడు.

నల్లమినుముల్ని దీక్షగా మంత్రించి మంచం చుట్టు గదంతా చల్లాడు. కొన్నింటిని ఇంటి చుట్టురా కూడా జల్లి వచ్చాడు.

గదిలో బట్టలు తాళ్లు లాంటి వ్రేలాడేవి ఏమీ లేకుండా అన్నింటిని తీయించేసి కిటికీలు తూములు మూయించేశాడు.

గది మధ్యలో భూషణం కూర్చున్న మంచం తప్ప ఇంకేమీ లేకుండా క్షణాల్లో గదంతా ఖాళీ చేయించాడు.

గదిముందు వస్తాదుల్లాంటి నల్గురు పాలెగాళ్ళని కాపలా కాయమని పురమాయించాడు.

ఎరుకల వాళ్ళదగ్గర్నుంచి ఒక ముంగిసని తెప్పించి గదిముందు స్తంభానికి కట్టేశాడు

ఒక ఖాళీ పాములబుట్ట, నాగస్వరం సిద్ధంగా పెట్టుకుని మంచం దగ్గరగా నేలమీద కూర్చున్నాడు నాగులు.

రాత్రికి ఎట్టి పరిస్థితుల్లోనూ పాముల సర్పయ్య ఊర్నుంచి వచ్చేస్తాడు.

అంతవరకు నాగులు వున్నాడన్న ధైర్యం, వాడు చేసిన తతంగం కొంత ధైర్యాన్ని ఇచ్చింది భూషణంకి.

సర్పయ్య ఏక్షణంలో బస్సు దిగినా సరాసరి తన దగ్గరకి తీసుకురమ్మని ఓ పాలెగాడ్ని బస్సు స్టాండింగ్ దగ్గర కాపలా పెట్టాడు.

భూషణం భార్య అరుంధతి నెమ్మదిగా మూర్ఛనుంచి తేరుకుని భర్త దీనస్థితికి మళ్ళీ ఒక్కసారి భోరుమని ఏడ్చింది.

అత్త, ఆడబిడ్డలు, ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఓదార్చి సలహాలు చెప్పటంతో గుడ్ల నీరు కుక్కుకుంటూ నెమ్మదిగా లేచి, తలారా చన్నీటి స్నానం చేసి, అప్పటికప్పుడు చిమ్మిలి, చలిమిడి, పప్పు, పానకం, పాలు సిద్ధం చేసి, తడిబట్టలతో రావిచెట్టు కింద వున్న నాగేంద్రుడి గుడికి బయలు దేరింది– తెల్లవార్లూ పూజలు, అభిషేకాలు చేయించే నిమిత్తం.

రాజు తల్చుకుంటే దెబ్బలకి కొదువేముంది?

యమధర్మరాజుని ఎదిరించే మార్కండేయుడిలా

# పాము-పగ

భూషణం కంచుకోటలా తన చుట్టూ రక్షణ ఏర్పాటు చేసుకొని నడిమంచాన కాళ్ళు ముణగదీసుకుని కూర్చున్నాడు.

అయితే ఇదంతా తాత్కాలిక మైనరక్షణ మాత్రమే.

భూషణం శాశ్వతంగా ఆ పాము పగ నుంచి తప్పించుకోవాలంటే ఒక్క పాముల సర్పయ్య వల్లే అవుతుంది.

అందుకే అంతా పాముల సర్పయ్య రాక కోసం క్షణమొక యుగంగా ఎదురు చూస్తున్నారు.

* * * * * * *

పాముల సర్పయ్య ఆ ఊళ్ళోనే కాక చుట్టు ప్రక్కల కొన్ని వందల మైళ్ళ దాకా గొప్ప తిరుగులేని పాము మంత్రగాడిగా ప్రసిద్ధి పొందాడు.

తరతరాలుగా వాళ్ల వంశం నాగుల వంశం. పాముల్ని పట్టే వృత్తి జీవనాధారంగా బ్రతుకుతున్న వాళ్ళు.

పాముల్ని పట్టటం, విషం తీసి అమ్మటం, పాముల్ని ఆడించటం విషపు కాటుకి గురైన వ్యక్తి శరీరం లోంచి మంత్రం తంత్రంతో విషాన్ని దించటం.... ఆదిగా గల శక్తి యుక్తులన్ని ప్రదర్శించి పొట్ట పోసుకుంటుంటారు.

తరతరాలుగ ఆ వృత్తిలోనే కొనసాగి పోతున్నారు.

నేల మాళిగలో వున్న పాముల పుట్టలో సయితం అవలీలగా– పూలబుట్టలో పెట్టినట్టు చెయ్యి పెట్టి, కాలకూటవిషం కక్కే మిన్నాగుల్ని సైతం పట్టి, పుట్టలోంచి బయటికి తీసి విషం కక్కించగల దిట్ట పాముల సర్పయ్య.

పూలచెండ్లతో ఆడుకుంటున్నట్టు పాములతో పరాచికాలు ఆడటం పాముల సర్పయ్యకి వెన్నతో పెట్టిన విద్య.

ఏ గూటి పిట్ట ఆ గూటి పలుకు పలుకుతుందన్నట్టు సర్పయ్య తాత తండ్రులు కూడా ఈ విద్యలో అంతకు తీసి పోరు సరికదా సర్పయ్య కంటె నాలుగాకులు ఎక్కువ చదివిన వారే.

పాము కాటుకి గురై శరీరం అంతా విషం ఎక్కిపోయి, డాక్టర్లు సైతం పెదవి విరిచేసిన కేసులు కూడా సర్పయ్య దగ్గరకి వస్తే వాళ్ళ శరీరంలోని రక్తం అంతా తన మంత్ర శక్తితో విరిచేసి తంత్ర యుక్తులతో నిద్రలోంచి లేచి నట్టు మనిషిని లేపి కూర్చోపెడతాడు.

అందుకే ఆ చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఎవరైనా విషపు పాము కాటుకి గురైతే ఒక మనిషిఅటు డాక్టరు దగ్గరకి, ఒక మనిషి ఇటు సర్పయ్య దగ్గరకి పరిగెత్తుకుని వస్తారు విరుగుడు కోసం.

ఇవేకాక మరి కొన్ని అద్భుతాలు కూడా చెయ్యగల దిట్ట పాముల సర్పయ్య.

మొగలి కోనలో తాటి తోపుల మధ్య, పుట్టల ముందు 'నాగస్వరం' పట్టుకుని 'ముగ్గు'లోకూర్చొని వాయించటం మొదలు పెట్టాడంటే చుట్టు ప్రక్కల పది ఆమడల దూరంలో వున్న పుట్టల్లోంచి చెట్లలోంచి కూడా దేవజాతి సర్పాలు సైతం.... జరజరా పాకి వచ్చి, ఆతని చుట్టూ బారులు తీర్చి పడగలు విప్పి మైమరచి నాట్యం చెయ్యటం మొదలు పెడతాయి.

నాగస్వరం వాయించటంలో గాని; మిన్నాగుల్ని పట్టటంలో గాని పాముల సర్పయ్యకి సాటి లేరు.

ఏవో శక్తులు, అద్భుతాలు వుంటే తప్పించి అంతగా పాముల్ని లొంగదీసుకోవటం సాధ్యం కాదు.

కాని ఆ మాటంటే సర్పయ్య ఒప్పుకోడు. చిన్నగా నవ్వి.... "నాకు ఏశక్తులు అద్భుతాలు లేవు. వున్నదంతా 'ఒడుపే, అంతా హస్త లాఘవమే. తరతరాలుగ వస్తున్న విద్య మాది" అంటాడు.

శక్తులు, యుక్తుల సంగతేమో గాని సర్పయ్య దగ్గర ఎప్పుడూ ఒక చిన్న మూట వుంటుంది.

ఆ మూటలో రకరకాల తాయెత్తులు, సీసాలు, తైలాలు, అడవి చెట్ల వ్రేళ్ళు, మూళికలు, బీజాక్షరాలు రాసిన రాగి రేకులు.... వగైరా సరంజామా ఎప్పుడూ అతని వెంట సిద్ధంగా వుంటుంది. అంతేకాక సర్పయ్య దగ్గర తాతల కాలం నాటి నుంచి వారసత్వంగా వస్తున్న ఒక చిన్న 'నాగమణి', ఇత్తడి నాగేంద్రుని విగ్రహం కూడా వున్నాయి.

హిమాలయాల్లో సంచరించే ఒక యోగి, ఆ మణిని, విగ్రహాన్ని, వాటితో పాటు 'నాగజాతి'ని లొంగదీసుకొనే ఒక మంత్రాన్ని 'వరం'గా బహూకరించాడని, అవి ఆ వంశీయులకి వారసత్వంగా వస్తున్నాయని, ఇప్పుడు ఆ మణి, నాగేంద్రుని విగ్రహం సర్పయ్య దగ్గర వున్నాయ్ని జనం చెప్పుకుంటారు.

అయితే ఆ మాటల్లో నిజం లేకపోలేదు.

వాటి ప్రభావం వల్లే కాలసర్పాన్ని కూడా తాడుముక్కల్లా తల వాల్చేలా చేస్తాడు.

ఎంతటి ప్రాణాంతకమైన విషాన్నైనా క్షణంలో

## పామెల్లా చిత్రానికి పురిట్లోనే సంధి

ఇటీవల సంచలనం సృష్టించి అందరికీ తన పేరు గుర్తుండేట్టు చేసిన పామెల్లా బోర్డెస్ జీవిత గాథను చిత్రంగా తీద్దామనుకుని భారీ ప్రాజెక్టు చేపట్టారు. కాని పామెల్లా పాత్ర పోషణ చేసే నికితా అకస్మాత్తుగా మరణించటం, ఆ చిత్ర నిర్మాత ఇక్బాల్‌సింగ్ హృద్రోగంతో మరణించటంతో పురిటిలోనే సంధి కొట్టినట్టు అయింది ఈ చిత్రనిర్మాణం. దాంతో ఈ ప్రాజెక్టును విరమించు కున్నారట చిత్ర నిర్మాతలు.

ఏరిచేసి నీళ్ళుగా మార్చేస్తాడు.

అంతేకాక కొన్ని గారడీ విద్యలు కూడా సర్పయ్య ప్రదర్శిస్తాడు.

ప్రాణాల్తో వున్న బతికున్న పాముల్ని మింగటం, ఆ తరువాత గ్లాసుల కొద్ది నీళ్ళు తాగి, ఆ పాముల్ని తిరిగి సజీవంగా నోట్లోంచి తియ్యటం చేస్తాడు.

నల్లతాచు, జెర్రిగొడ్డు, రక్తపింజెర, కట్లపాము లాంటి కాల సర్పాల్ని విషం కోరలు పీకకుండానే చేతుల మధ్య ఒడుపుగా పట్టి ఆడిస్తాడు.

వేలాది జనం చూస్తూ వుండగా ఆ పాముచేత చేతిమీద కాటు వేయించుకొని, వెంటనే ఆ విషాన్ని ఏరిచేసి ఆ బాధనుంచి విముక్తుడవుతాడు.

ఇలాంటి కొన్ని అద్భుతాల్ని కూడా నడిరోడ్డు మీద అప్పుడప్పుడూ ప్రదర్శిస్తూ వుంటాడు సర్పయ్య.

అయితే ఆ విషం కాటు తిన్నప్పుడు అందరిలాగే నరకయాతన అనుభవిస్తాడు.

పాముల్ని మింగినపుడు తనకి కడుపంతా అస్వస్థతగా వుంటుందని, రోజు రోజుకి ఆకలి మందగించి పోతుందని అంటాడు.

"మరి కష్టసాధ్యమైన అటువంటి ప్రదర్శనలు ఎందుకు చెయ్యటం?" అని ఎవరైనా ప్రశ్నిస్తే చిరునవ్వు చిందిస్తూ "కోటి విద్యలు కూటి కోసమే" అని పొట్ట చూపిస్తాడు.

సర్పయ్య ప్రతిభ ఆ నోటా ఈ నోటా ఢిల్లీదాకా పోయింది.

అక్కడి ఒక రిసెర్చి ఇనిస్టిట్యూట్ వాళ్ళు ప్రత్యేకంగా సర్పయ్య వుండే గ్రామానికి వచ్చి మొగలి కోనని, పున్నాగ అడవుల్ని పరిశీలించారు.

సర్పయ్య ప్రదర్శించిన శక్తి యుక్తుల్ని చూసి ఫోటోలు తీసుకొన్నారు. తమకి రకరకాల పాముల విషాలు కావాలని, వాటిని తీసి ఇస్తే మంచి ధర ఇస్తామని చెప్పారు.

అలాగే కొన్ని రకాల జాతికి చెందిన పాముల్ని కూడా సజీవంగా పట్టి ఇవ్వమని కోరారు.

అందుకు అవసరమైన వస్తు సామగ్రి కూడా వాళ్ళే సమకూర్చారు.

అప్పట్నుంచి పాముల సర్పయ్య జీవన స్థాయి పెరిగింది. సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది.

తరచూ పనిబడినప్పుడల్లా ఢిల్లీ వెళ్ళి వస్తాడు.

తను పట్టిన అరుదైన జాతి సర్పాల్ని "ఫారెస్ట్" డిపార్టుమెంటు ద్వారా ఢిల్లీ రిసెర్చి ఇనిస్టిట్యూట్‌కి పంపుతూ వుంటాడు.

ఇప్పుడు ఆ పన్ల మీదే సర్పయ్య ఢిల్లీ వెళ్ళడంతో భూషణందొరకి నడుం విరిగినట్టయ్యింది.

పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదన్నట్టు తనని పాము పగ పట్టినప్పుడే సర్పయ్య వూళ్ళో లేకుండా పోవటంతో చిత్త చాంచల్యం కలిగినట్టు చిందులు తొక్కుతున్నాడు.

ఇన్నాళ్ళుగా ఒకే వూళ్ళో వుంటున్నా ఎప్పుడూ పాముల సర్పయ్యతో అవసరం రాలేదు.

అలాంటిది ఇప్పుడు అవసర మొచ్చింది అనుకుంటే వాడు వూళ్ళో లేకుండా పొయ్యాడు.



# సన్నీకి మంచిరోజులు

"చాల్ బాజ్" సినిమా శ్రీదేవి వల్లే విజయవంతం అయ్యిందంటే సన్నీ అగ్గిమీద గుగ్గిలం అవుతాడు. అవుతాడంటే అవడూ? "కి సికె హాత్‌నా ఆయేనీ యా లడ్కీ" పాట సన్నివేశంలో సన్నీడియోల్ స్టెప్స్ [illegible]తో సమానంగా వేసి వుండకపోయినట్లయితే ఆ సినిమా, ఆ పాట అంతగా హిట్ అయ్యేవే కావు.

సన్నీ డాన్స్ బాగా చేయలేడు అన్నవాళ్ళంతా ఈ సన్నివేశంలో సన్నీడాన్స్ చూసి నోరు వెళ్ళబెట్టారు. అతనికి ఈ సందర్భంగా వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు. కాకపోతే నునుసిగ్గు అంటారా! అది అతని స్వాభావిక లక్షణం అంతే! అచిరకాలంలో నే తండ్రి ధర్మేంద్రతో సన్నీని పోల్చిచూడటం అనే అంశానికి తెరపడుతుంది.

ఈ పాము కాటుతో తనకి మరణం రాసి ఉందేమో అన్న గుబులు సన్నగా భూషణం దొర గుండెల్లో రొదపెట్ట సాగింది.

పది లంఖణాలు చేసిన వాడిలా మంచంలో కూర్చుని పాముల సర్పయ్య రాకకోసం క్షణం ఒక యుగంలా ఎదురు చూడ సాగాడు.

ఒక్క రోజులోనే మనిషి పూర్తిగా ఖాయిలా పడిపోయాడు భూషణం దొర.

* * * * * * *

సాయంత్రం ఆరు గంటలు దాటుతూంది.

దట్టంగా చీకట్లు ముసురుకొంటున్నాయ్.

ఒకటొకటిగా ఇళ్ళల్లో దీపాలు వెలిగాయ్.

అంగకి ఒక అడుగు వేస్తూ గంగన్న ఇంటికి వచ్చాడు.

వస్తూనే దుస్తులు విడిచి కొయ్యకి తగిలించి చిన్న అంగవస్త్రం కట్టుకుని పెరట్లోకి వచ్చాడు.

గంగన్న భార్య ఆదెమ్మ పెరట్లో వేప చెట్టు క్రింద కూర్చుని పిల్లాడికి అన్నం తినిపిస్తూంది.

గంగన్న హడావుడిగా బావి దగ్గరకి వెళ్ళి బొక్కెనతో నీళ్ళు చేది తలమీద గుమ్మరించుకుంటు "ఆదీ! తొందరగ అన్నం పెట్టు" అన్నాడు.

"ఏంది అంత హడావుడి? ఇప్పుడే గద వస్తివి. అంత ఆకలయితోందా?"

"ఆకలి సంగతి సరేగాని... మళ్ళీ వెళ్ళాలి?"

"ఎక్కడికి?"

"దొరింటికి".

"ఎందుకు?"

"దొరని నల్లతాచు పగబట్టింది"

"అవునంట. ఊళ్ళో అంత సెప్పుకొంటున్నారు. కాని నాకు తెల్వ కడుగుతా.... అయన్ని పాము పగబడితే నువ్వెళ్ళి చేసేదేంటి?"

"పాముల సర్పయ్య ఊళ్ళో లేదు. వచ్చేదాకా పాలిగాళ్ళమంతా కాపలా...."

మూతి మూడు వంకర్లు తిప్పింది ఆదెమ్మ, అక్కసుగా చూస్తూ.

"నువ్వేమన్నా కుక్కవా, నక్కవా కాపలా కాయను" అంది.

గంగడు సన్నగా నవ్వాడు.

"ఏందన్నా అనుకో. ముందు అన్నం పెట్టు. ఇప్పటికే దొర నిప్పుల తొక్కిన కోతిలా గెంతులేస్తున్నాడు. ఆలీసెం అయితే ఇంగా మండిపడతాడు...." తుండుతో ఒళ్ళు తుడుచుకుని దణ్ణెం మీద వున్న పంచె తీసి కట్టుకుంటూ వచ్చి నులక మంచం మీద కూర్చున్నాడు.

పెళ్ళాం సిగలో పెట్టుకున్న బొండు మల్లెపూలు ఘుమఘుమలాడాయి.

"ఏందే ఆదీ! ఇయ్యాళ ఇంత ముచ్చటగున్నావ్. పూలు మన చెట్టువా... కొనుక్కున్నావా?"

"ఆఁ.... పైసలిచ్చి కొనుక్కునేటంత తికానా కూడానా? నువ్వంత గొప్ప దొర దగ్గర కొలువు సేస్తుంటివి? సంపాదించిందంతా ఆది పద్దులు లెక్క కట్టనే సరిపోతుందె? ఇంక పూలకేడిది పండ్లకేడిది? డబ్బు... మూడు పూట్ల ముద్ద నోటికి ఎక్కితే చాలు... నీ దొర కొల్వు" చేతులు తిప్పుతూ వెక్కిరించింది.

ఏదోలే:... కానీ... ముందా అన్నం అయితే పెట్టు" అంటూ కొడుకుని ఒళ్ళోకి ఎత్తుకుని "ఒరోరి ...." అంటూ ముద్దులు పెట్టసాగాడు.

వేపకొమ్మల మీంచి చల్లగాలి తిరిగింది.

నింగిలో చంద్రుడు పైపైకి వస్తున్నాడు.

వచ్చేది పున్నమి కావటంతో వెన్నెల నిండుగా వుంది.

సత్తు కంచం నిండా వేడి వేడి అన్నం, మిరపపండు పచ్చడి, రొయ్యల వేపుడు తెచ్చి గంగడి ముందు పెట్టి పిల్లాడ్ని అందుకుంది ఆదెమ్మ.

వెన్నెల వెలుగులో అన్నం కలిపి ముద్ద నోటికి

ఎత్తాడు గంగడు.

"అయినా అంత కన్నుమిన్ను గానకుండా పుట్ట మీద గునపం వేస్తే మరి పావు పగబట్టదా? అందులోనూ నల్లతాచాయిరి? అయినా నాకు తెల్వ కడుగుతాను.... అద్ది పావు పగబడితే మీరంతా ఎందుకు కాపలా? మీలో ఎవురికైనా పగబడితే మీ దొర మీకు ఇట్టానే కాపలా కాస్తాడా?"

గంగడు నవ్వి నీళ్ల గ్లాసు ఎత్తి గడగడ తాగాడు.

"ఆయనకేం గ్రహచారం? ఆయన దొరాయె మనం ఆడి మోసేతి కింద బతికేటోళ్లమాయె?"

ఆదెమ్మ మొఖం చిట్లించింది.

"అయితే? మీకు పెండ్లాం పిల్లలు లేరా? ఇల్లు వాకిలి లేదా?"

"లెవ్వని దొరంటాడా? అనడు గదా?"

"మరింకేంటి?"

"ఆయన కామందు. మనం ఆయన పాలెగాళ్లం. దొరకి కష్టం వస్తే కాసుకోవద్దా? పాము భయానికి రమ్మన్నాడు గాని లేకుంటే రోజూ రమ్మంటాడా ఏం?"

ఆదెమ్మ పెటపెట మెటికలు విరిచింది.

"ఓ యబ్బో... దొర! అసలు ఆడె ఓ పెద్ద తాచుపాము. ఇంక అద్ది పాము పగబట్టటమేంటి?"

గంగన్న మళ్లీ నవ్వాడు.

మర్మగర్భంగా భార్యకేసి చూస్తూ అన్నాడు. "ఆడు పామో తేలో.... నాకు తెల్వదు. కాని.... ఇప్పుడు మాత్రం పావు పగబట్టింది".

"ఆఁ... పట్టనీ మంచిగా ఆ పాము అద్ది కసిక్కిన కాటేస్తేనన్నా ఊరికి పట్టిన పీడా విరగడైపోతుంది. అవుసరానికి అప్పులిస్తూ వడ్డీల పేరుతో ఊళ్లో వాళ్లందరి ఆస్తులు దిగమింగుతున్నాడు. ఆడు మేడల మీద మేడలు కట్టుకుంటూ వూళ్లో వాళ్లందరి సంసారాలు బూడిద సేస్తున్నాడు. మా సెల్లెలి మగడి చేత దొంగ వేలిముద్రలు వేయించుకొని ఆళ్ల నాలుగెకరాల పొలం కాజేసింది మీ దొరకాదూ? మా సిన్నాయన కొంపా గోడూ జప్తు చేయించింది కూడా మీ దొరే కాదూ? అంతెందుకు.... సొంత ఎగసాయంతో హాయిగా కలో గంజో తాగేటోళ్లం మనం. అట్టాంటిది ఈ రోజున ఇల్లు వాకిలి పొలం పుట్ర లేకుండా కౌలుకి కుదురుకున్నాం అంటే కారణం మీ దొరే కదా?"

గంగన్న భార్యకేసి సాభిప్రాయంగా చూశాడు.

అయ్యన్ని నిజమే అనుకో. కాని... అయితే ఏమంటావ్?"

"ఏమనేదేముంధయ్యా! అట్టాంటోడికి ఇంకా పగలు రాత్రి అనక ఎందుకు వూడిగం సెయ్యాలంటాను! మొన్నటికి మొన్న ఆ రావుడ్ని చెట్టుకి కట్టి కొట్టించాడు. ఇప్పుడు ఆడు మంచాన పడ్డాడు. ఆడి పెళ్లాం పిల్లలు గొల్లు గొల్లున ఏడుస్తున్నారు... మరి ఒకప్పుడు ఆ రావుడు మీ దొర పాలెగాడే కదా! నెత్తురు ఓడిచి పొలంలో బంగారం పండించిన ఓడేగదా? అయినా వీసం అంతైనా విశ్వాసం వుందా ఆ దొరకి ముష్టి మూడు

## పాము-పగ

వేలు బాకీ జమ కట్టలేదని అంతలా-కొట్టిస్తాడా? అదేమన్నా న్యాయమేనా? అట్టోంటోడికి నువ్వు పగలనక రేత్తిరనక ఎందుకు చాకిరి చెయ్యాలంటాను?"

"గంగన్న ఊఁ.... అనలేదు. ఆఁ.... అనలేదు. మౌనంగా జేబులోంచి లంక పొగాకు తీసి చుట్టటం మొదలుపెట్టాడు.

మళ్లీ ఆదెమ్మ తనకి తను చెప్పుకుంటున్నట్టు అంది....

"మన కుటుంబాన్ని అటు- ఇటు కూడా పొట్టన పెట్టుకొని మన ఆస్తుల్ని కలుపుకొన్నాడు. అది చాలదన్నట్టు ఆడకూతుళ్ల వుసురు కూడా పోసుకోవటం మొదలు పెట్టాడు. కిందటి వైశాఖంలో ఏమైంది? ఊరికి కొత్తగా ఉద్యోగానికి వచ్చిన పంతులమ్మ మునిమాపు వేళ బస్సు దిగి పొలాల వెంబడి వస్తూంటే వెనకపాటుగా ఒడిసిపట్టి ఆ పిల్లని పాడుచేసి దిగుడుబావిలోకి తోసేసినాడు. పైగా గట్టిమ్మట వస్తూ కాలు జారి పడిపోయినదని శవ పంచాయితీల తీర్పు ఇప్పించాడు. ఆ పూజారి పంతులు పైస పైస కూడబెట్టి పిల్ల పెళ్లికని దాచిన డబ్బుని సరిగ్గా ముహూర్తానికి ముందు రోజు బలిమిలో తన బాకీ కింద జమకట్టించుకున్నాడు. కట్నం లేకపొయ్యేసరికి ఆ పెళ్లి కాస్తా ఆగిపోయింది. పీటల మీది పెళ్లి ఆగిపోయిందన్న గుబులుతో ఆ పిల్ల వీధి మొగం చూట్టానికి సిగ్గు పడిపోతూ కుమిలిపోతూంది. పాతికేళ్లు వచ్చినా పిల్ల పెళ్లి కాలేదేమని ఇరుగు పొరుగు కాకుల్లా పొడుస్తుంటే ఆ దిగులుతోనే పూజారాయన పెండ్లాం మంచం పట్టి సచ్చిపోయింది కదూ....?"

చుట్ట వెలిగించి గుప్పున పొగ వదిలాడు గంగన్న.

"అయితే ఏమంటావ్? అయ్యన్ని నాకు తెలవ్వనా?"

"తెలిస్తే ఇంకా ఆడికి పగలు రేత్తిరి వూడిగం ఎందుకు సెయ్యాల? పొద్దుగాల సీకట్లు ఎడవక ముందు నాగలి, కొర్రు భుజాన వేసుకొని దొరింటికి పోతివి. ఇంగో చుక్కలు పొడిచినాక వస్తివి. మళ్లీ వురుకులు పరుగుల మీద పోతుంటివి. ఇదేం సోద్యం అంటున్నా? పొలం కౌలుకిచ్చిన భాగ్యానికి మీ దొర పాలెగాళ్లని పెండ్లాలతో సంసారం కూడా చెయ్యనియ్యడా అని అడుగుతున్నా?"

గంగన్న ఆదెమ్మకేసి మురిపెంగా చూస్తూ అన్నాడు.

"ఏం చెయ్యమంటావ్ చెప్పు? రోజు పోవటం లేదు గదా? ఆళ్ల పొలం కౌలుకి చేసేటోళ్లం గనక దొరలకి కష్టం వచ్చినప్పుడు మేమే కొమ్ము గాయాల. లేకపోతే పొలం తీసేసుకుంటాడు. కౌలుకి ఇయ్యను పొమ్మంటాడు."

"అంటే అన్ని? కష్టపడేటోళ్లకి కాలం ఇంకా సెల్లిపోలేదు. వేరే ఓళ్ల పొలం కవులకి తీసుకుందాం".

గంగన్న పెళ్లాంకేసి జాలిగా చూశాడు.

"ఎంతైనా డబ్బున్న ఓళ్లంత ఒకటే. ఇట్టా అవుసరానికి ఆదుకోం, పిలిస్తే పలకం అని తెలిస్తే దొరే కాదూ.... ఏ కామందూ మనకి పొలం కౌలుకి ఇవ్వడు. ఒకరి మోచేతి కింద బతికేటోళ్లం. ఈ పితలాటకం మనకెందుకు చెప్పు? దొరైనా రోజూ రాత్రిళ్లు తనింటికి రమ్మంటం లేదు కదా? ఏదో కష్టం వచ్చింది. ఆ పాము భయానికి రమ్మంటున్నాడు. వెడితే పోలే...." అంటూ లేచి చెప్పులు తొడుక్కొని ముల్లుకర్ర అందుకున్నాడు.

ఆదెమ్మ మూతి వంకరగా తిప్పింది.

"మీరంతా ఇట్లా వణుకుతూ మెత్తగా వుండబట్టే ఆడు రోజు రోజుకీ అట్లా పేట్రేగిపోతున్నాడు".


"పోనీ...."

"ఏదీ? మీరంతా ఎద పోనిస్తున్నారు?"

"మనం పోనిచ్చేదేంటే వెర్రిదానా? పైన దేవుడున్నాడు. పొయ్యే రోజు వస్తే ఎవురాపగలరు? వంద గొడ్లని తిన్న రాబందు ఒక్క గాలివానకి చచ్చుద్ది."

ఆదెమ్మ ఎగసెక్కంగా చెయ్యి తిప్పింది.

(ఇంకా వుంది)




## కూలిన మందాకిని ఆశాసౌధాలు!

ఏవో కొద్దిపాటి అవకాశాలు తప్ప మందాకినికి భవిష్యత్తు శూన్యం అయింది. వృత్తి పరంగాను, వ్యక్తిగతంగాను ఆమె వ్యవహారాలన్నీ తలక్రిందులయ్యాయి.

బాయ్‌ఫ్రెండ్ ఛన్నా మొండిచెయ్యి చూపి తస్వీర్‌ని పెళ్లాడాడు. ఆఖరికి తల్లితండ్రులు కూడా మందాకినివల్ల కుటుంబానికి ఆదాయం వుండదని గ్రహించి వారి మరో అమ్మాయి పర్వీన్‌ని సినిమాల్లోకి ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తున్నారట. మందాకినీ బట్టబయలు తనమే తన వినాశనానికి కారణమా?

# పాము పగ



## కాకాని కమల

"ఆఁ.... గాలివాన వచ్చేదెప్పుడు? మీ కామందు చచ్చేదెపుడు? ఊరంతా దోచుకు తిన్నాకనా?ఆడికంట పడ్డ ఆడది మస్సైపోతూంది. అయినా అదేమని ఎవ్వరూ అడగరు సరికదా ఆడి ఎనకున్న బలగాన్ని డబ్బుని చూసి సలాం చేస్తున్నారు....."

"సలాం చెయ్యక మరేం చెయ్యమంటావ్? దొరకి కావల్సినంత డబ్బుంది. సర్కారోళ్ళ పలుకుబడి వుంది. మనకి అవ్వి లేవు?"

"లేకపోతే పోనీ! నీతి నిజాయితీ అయితే వుంది గదా?" గంగడు నవ్వాడు.

"ఏం చేసుకోను పనికొస్తాయి అయ్యో! ఈ రోజుల్లో మనం మంచోళ్ళకి భయపడనక్కర్లేదు. మనం భయం పడాల్సింది సెడ్డోళ్ళకే... ఎందుకంటావా? చిన్న మాట సెప్తా ఇను....

.... రామచిలకలు వున్నాయి. అవ్వి అందరి జాతకాలు చెప్తాయి. కాని దాని బతుకు పంజరంలోనే. కాయకసరు తింటాయ్. ఎవర్ని ఏమనవు. అయినా అందరి కన్ను వాటి మీదే!

"కాని కాకులున్నాయి. అవ్వి దొంగవి. అన్ని ఎత్తుకుపోతూ వుంటాయి. ఆఖరికి పెండాలు కూడా తినిపోతాయ్. అయినా వాటిని ఎవ్వరూ ఏమనరు, సరికదా అన్ని తలమీద తంతాయని, ముక్కులతో పొడుస్తాయన్నీ, సబ్బులు చెంచాలు ఎత్తుకు పోతాయని జాగరకత పడతారే గాని ఆ కాకుల్ని చంపాలని ఎవురైనా అనుకుంటారా?

చిలకల్ని పట్టి పంజరంలో పెట్టినట్లు కాకుల్ని ఖైదు చెయ్యాలని అనుకుంటారా ఎవురైనా?

ఎందుకంటే ఏం చెప్తాం?

ఇదీ అంతే!

అయినా మనిద్దరి మధ్యా వాదమెందుకు?. దొర వెధవ. ఆడు మంచాడు అని నేను మాత్రం అన్నానా? ఆడ్ని పాము పగబడితే నాకు మాత్రం సంతోషంగా లేదా? కాని ఏం చేస్తాం? ఆడి కంద కొలువు చేసేటోళ్లం. గనక ఆడు ఏం చెప్పిన కాదనక చెయ్యాలి. సర్లే.... ఇప్పటికే ఆలీసెం అయ్యింది. తలుపేసుకో...." అంటు గంగన్న ముల్లుకర్ర టకటక నేలని కొడుతూ వీధి గడప దాటి దొర ఇంటి వైపు కదిలాడు.

(గత సంచిక తరువాయి)

చీకట్లో కనుమరుగు అయిపోతున్న భర్తని చూస్తూ నిరాశగా నిట్టూర్చింది ఆదెమ్మ.

ఆమె సిగలో అరవిరిసి ఘుమఘుమ లాడుతున్న బొండు మల్లెలు నిశ్శబ్దంగా తలలు పక్కకి వాల్చాయి.

*    *    *    *    *

గంగన్న వెళ్లేసరికే పాముల సర్సయ్యా పూర్తించి రాపటం, భూషణం దొరతో వ్యవహారం చర్చించటం, ఆ మర్నాడు మొదలయ్యే కార్యక్రమం గురించి వివరించటం జరిగింది.

కారుచీకట్లో మెరిసే చిన్న కాంతి చుక్కలా పాముల సర్సయ్యా నూరిపోసిన ధైర్యంతో చావు భయంతో బిగుసుకున్న భూషణం దొర శరీరంలో ఆశారేఖ చిగురెయ్యసాగింది. అంతా ఆ మర్నాటి సూర్యోదయం కోసం ఎదురు చూస్తూ ఆ రాత్రి జాగరణ ప్రారంభించారు.

సాయంత్రం.....
ఐదుగంటలు దాటుతూంది.
సంజె వెలుగు జగత్తంతా పరుచుకొంటోంది.

విషపు జంతువులు నెలవులు తప్పి సంచరించే వేళ......

ఊరుచివర....పొలాలమధ్య.....తను కొత్తగా కొన్న బంజరులో భూషణం ఏ పాము పుట్ట మీదైతే గునపం దెబ్బ వేసి తాచుపాము పగకి గురి అయ్యాడో -

సరిగ్గా ఆ పుట్ట ముందు జనం ఇసక వేస్తే రాలనట్లు ఊళ్లోని పిల్ల-పాపా, ముసలి-ముతక అంతా విడ్డూరం చూట్టానికన్నట్లు భూషణం బంజరులో నేలమాళిగలోకి తవ్వబడిన పాముల పుట్ట ముందు గుమిగూడారు.

ఆ రోజు ఉదయం సూర్యోదయానికి ముందునుంచి ఆ పుట్టముందు పూజలు జరుగుతున్నాయ్.

ఆ పూజ తంతు అంతా ఏకదీక్షగా నిర్వహిస్తున్న పురోహితుడు పాముల సర్సయ్య.

పుట్ట ముందంతా శుభ్రంగా ఆవుపేడతో అలికి 'నాగబంధం' ముగ్గు పెట్టారు.

ఆ ముగ్గు ముందు ఇరవై ఏడు చుక్కలతో జంట సర్పాల ముగ్గు ఇంకొకటి వేశారు.

భూషణం తలారా స్నానంచేసి పట్టు పీతాంబరం కట్టుకున్నాడు. పాముల సర్సయ్య భూషణం మెళ్ళో రుద్రాక్ష కాయలతో కలిపి అల్లిన నాగరంజని చెట్టు మూలికల దండని వేశాడు.

ఆ రోజంతా భూషణం వుపవాసమే.

ఒక చిన్న గ్లాసుతో ఆవుపాలు తప్పించి ఇంకేమీ నోట్లో పోసుకోలేదు.

పుట్టముందు వేసిన 'పద్మాల ముగ్గులో' పాముల సర్సయ్య చెవిలో చెప్పిన మంత్రం పఠిస్తూ కూర్చున్నాడు.

ఆయనకి కాస్త దూరంలో సర్సయ్య పుట్ట ముందు కూర్చుని ఆ రోజు ఉదయం నుంచి పూజలు చేస్తున్నాడు.

తాచు పగ పట్టిందంటే ఇరవై నాలుగు గంటల్లోగా సాధిస్తుంది.



అయితే అది పగ సాధించకముందే దాన్ని తన శక్తి యుక్తుల్తో మట్టు పెట్టాలని వ్యూహం పన్నుతున్నాడు సర్పయ్య.

తవ్విన పుట్టచుట్టు నాగవశీకరణ ముగ్గు కల్ని పొతాడు. మంత్రం తంత్రం చదివి నాగేంద్రుని దండకం చదివి శక్తుల్ని ఆవాహన చేశాడు.

నాగరాజుకి ఎంతో ఇష్టమైన చిమ్మిలి, చలిమిడి, పానకం, వడపప్పు, పాలు, అరటి పళ్ళు వగైరా పుట్టముందు నైవేద్యం పెట్టాడు.

పుట్టముందు ఒక పధకం ప్రకారం మొదలు పెట్టిన పూజ సాయంత్రం పొద్దు వాటారే సమయానికి పూర్తయ్యింది.

పూజానంతరం....ఇంక అసలు కార్యక్రమం మొదలయ్యింది.

అప్పటికి....

సంజె వెలుగు క్రమంగా అంతరిస్తోంది.

కను చీకట్లు ముసురు కుంటున్నాయ్.

పంట పొలాల మీదుగా చల్లగాలి తిరిగింది.

పున్నాగ తోపుల్లోంచి అరవిరిసిన మొగలిపూల పరిమళం ఊరిచివర ప్రదేశాన్నంతా మత్తుగా క్రమ్ముకోసాగింది. ఆ ఘాటైన సువాసనల్ని ఆఘ్రాణించటం కోసం నాగజాతి చెట్లల్లోంచి పుట్టల్లోంచి బయటికివచ్చి పరవశంతో మైమరచి నాట్యం ఆడే ప్రదోషకాలం ఆసన్నమయ్యింది.

పాముల సర్పయ్య పుట్టముందు ముంగాళ్ళమీద కూర్చున్నాడు. ఒక్కసారి ధ్యానంగా కళ్లు మూసుకొని తమ కులదైవాన్ని స్మరించుకొని నాగస్వరం చేతుల్లోకి తీసుకున్నాడు.

ఒంట్లోని శక్తి యావత్తు వూపిరిలో బిగపట్టి నాగస్వరం వాయించటం మొదలు పెట్టాడు.

పాంబూరా (నాగస్వరం) చేతుల్లోకి తీసుకునే ముందు భూషణంకేసి తిరిగి హెచ్చరికగా అన్నాడు.

"దొరా! పాపు గనక వస్తే బెదరమాకు....కదలబోకు....ఆ ముగ్గుదాటి బయటికి రావద్దు. వచ్చావో....నాగు నిన్ను కసిదీరా కాటు వెయ్యక మానదు. ఆ ముగ్గులో మంత్రం జపిస్తూ కదలకుండా ఏకాగ్రంగ కూసున్నావో....మిగతా సంగతి నేంజూసుకుంటా" అభయం ఇస్తున్నట్లు హెచ్చరించి తిరిగి పాంబూరా అందుకొని నోటి దగ్గర పెట్టుకున్నాడు.


ఇంక....అంతే!

ఆ పాంబూరా నోటి దగ్గర పెట్టుకొని వ్రేళ్లతో నొక్కుతూ నాగస్వరం వాయించటం మొదలు పెట్టాడు.

షణ్ముఖప్రియ రాగంలో ఎత్తుకున్నాడు.

క్షణాలు గడిచి పోతున్నాయ్.

గంటలు దొర్లిపోతున్నాయ్. ఆరున్నొక్క



కృతులతో నాగస్వర వాయిద్యం రానురాను పై స్థాయికి చేరుకుంటోంది.

కేదారగౌళ, షహనా, శంకరాభరణం, నాగానందిని, పున్నాగవరాళి....ఒకదాని వెంట ఒకటిగా రాగాలు నాగస్వరంలో జీవం పోసుకుంటున్నాయి.

"శిశుర్వేత్తి
పశుర్వేత్తి
వేత్తిగాన....
రసః ఫణిః"

అన్నట్లు చెట్లు పుట్టలు సైతం....ఆ గానానికి పరవశించి పోతున్నాయా అన్నట్లు స్తబ్ధంగా మారిపోతున్నాయి.

ఊరి చివర....ఆ పంట పొలాల మధ్య...మత్తైన మొగలి పూల సువాసనల్తో మైమరపిస్తు....ఆ నాగస్వర గానం పంచమ శృతిలో ప్రకృతిని పులకరింప చేస్తోంది.

సమస్త ప్రాణులు ఆ గానామృతాన్ని ఆస్వాదించటంలో పరవశించిపోతున్నాయి.

ఒక గొప్ప విద్వాంసుడు తనలోని శక్తినంతా కూడదీసుకుని నాదాలు పలికిస్తున్నాడా అన్నట్లు పాముల సర్పయ్య నోటి దగ్గర పాంబూరా అద్భుతంగా సంగీత రాగాల్ని పలికిస్తూ చెట్లని పుట్టల్ని రాళ్లని రప్పల్ని సైతం కరగిస్తూ రసవాహినిలా పరవశింప చేస్తూంది.

## పాము పగ

చుట్టూ మూగిన జనం ఆ అద్భుత గానామృతాన్ని గ్రోలి మైమరిచి పొయ్యారా అన్నట్లు వూపిరి తియ్యటంకూడా మర్చిపోయి శిలా ప్రతిమల్లా నిల్చుండిపొయ్యారు.

ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్నట్లు అంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

పాముల సర్పయ్య నోటితో నాగస్వరం వూదుతున్నా మనసులో మంత్రాన్ని పఠిస్తున్నాడు.

కళ్లు పాముకోసం వెదుకుతున్నాయి.

నాగస్వరం వూది వూది....సర్పయ్య మెడదగ్గర కండరాలు వుబ్బి ఎర్రగా మారుతున్నాయి.

నల్లగా బక్కగావుండే అతని ఛాతీ పూరీలా పొంగుతూంది.

గంటల తరబడి వూపిరి బిగబట్టి బూరా వూదటానికి అతనిలోని శక్తి చాలటంలేదు.


అయినా సర్పయ్య పాట ఆపలేదు. పాంబూరా చేతపట్టి నాగస్వరం వాయిస్తూనే వున్నాడు.

చుట్టు క్రమంగా చీకట్లు ముసురుకుంటున్నాయి.

చల్లగాలి తెరలు తెరలుగా వీస్తోంది.

ఆ గాలితో పాటే మత్తుగా మొగలిపూల పరిమళం....

ఆ పరిమళాల మధ్య ఆ గాలి తెరల మధ్య నాగస్వర వాయిద్యం....ప్రకృతిలో శ్రావ్యంగా మారు మ్రోగుతూంది.



చుట్టు పెద్ద పెద్ద పాముల పుట్టలు..... బ్రహ్మజెముడు పొదలు....దూరంగా తాటి తోపుల మధ్య మొగలి పొదలు....

ఆ నాగస్వరం తేలితేలి పుట్టల్ని చెట్లల్ని పొదల్ని కదిలిస్తూంది. క్రమంగా చీకట్లు క్రమ్ముకోవటంతో పుట్టల్లోని నాగులు ఆ గానానికి మైమరిచి నెమ్మదిగా కలుగుల్లోంచి బయటికి తొంగిచూస్తున్నాయి.

ఒకటొకటిగా పడగలు విప్పుతున్నాయ్.

మొగలిపొదల్లో చుట్టలు చుట్టుకొని మత్తుగా పడుకొన్న నాగులుసైతం పరవశంతో పడగలు విప్పి నాట్యభంగిమలో శరీరాల్ని తిప్పటం మొదలుపెట్టాయి. వున్నట్టుండి భూషణం బంజరులో నేలమాళిగకి త్రవ్విన పుట్ట అడుగునుంచి సన్నని కదలిక మొదలయ్యింది....

పెళ్ళలు పెళ్ళలుగ భూమిలోంచి మట్టి విరిగిపడసాగింది.

పాముల సర్పయ్య మరింత వుత్సాహంతో బూరా వూదసాగాడు.

"దిగరా దిగరా నాగన్నా--
దివ్యసుందర నాగన్నా......"

రారమ్మని తనని ఎవరో పిలుస్తున్నట్లు.... నేలమాళిగలో మట్టి మరింతగ పొరలు పొరలుగ విచ్చుకోసాగింది.

తావళం తిప్పుతున్న భూషణం ఒళ్లు ఝల్లుమంది. కళ్ళు విశాలంగా అయ్యాయి.

నాలికమీద మంత్రోచ్చారణ వేగం పెరిగింది.

అదుపుతప్పుతున్న గుండె వేగాన్ని నిగ్రహించుకుంటూ దైవాన్ని స్మరించసాగాడు.

నేల మాళిగలో పుట్ట మన్ను పెళ్ళలు పెళ్ళలుగ విరిగిపడి చూస్తూవుండగానే గుల్లబారిన నేలలోంచి ఒక పెద్ద కలుగు ఏర్పడింది.

అది గమనించిన పాముల సర్పయ్య చేతిలోని నాగస్వరాన్ని మరింతగ బిగపట్టి శరీరం

## పాము పగ

లోని శక్తి అంతా నోటిలోకి తెచ్చుకొని పై స్థాయిలో మరింత హృద్యంగా వాయించసాగాడు.

బుస్స్..... బుస్స్....మంటూ మూడు బారల నల్లతాచు పడగలు విప్పి భయంకరంగా పూత్కారం చేస్తూ కలుగులోంచి సర్రుమని బయటికి వచ్చి కోరలుసాచి పడగ విసరసాగింది.

రెండు దోసిళ్ళు పట్టినట్లు దాని పెద్ద పడగ....

ఆ పడగమీద నాగముద్ర....

దానిపడగ కుడివైపున పెల్లుబికిన మాంసం కండ, గాయంలోంచి ఎర్రగా కారి చారికలు కట్టిన నెత్తుటి మరకలు ఎండిన ఆ నెత్తురు చూడగానే భూషణంకి తను వేసిన గునపం దెబ్బ జ్ఞాపకం వచ్చి గుండె గుభిల్లుమని గభాల్న ముగ్గులోంచి లేచి బయటికి పరిగెత్తబొయ్యాడు.

కాని పాముల సర్పయ్య కళ్ళు ఎర్రగా చేసి "లేవద్దు" అన్నట్లు చూపులతోనే హుంకరించటంతో మళ్ళీ చతికిలపడినట్లు కూర్చుండిపొయ్యాడు.

పాములసర్పయ్య మాత్రం అదరక బెదరక రెట్టించిన వుత్సాహంతో పాంబూరా వూదుతూ కూర్చున్న చోటునుంచి లేచి పుట్ట వెనక్కి దూరంగా 'నాగబంధం' ముగ్గువైపు జాగ్రత్తగా అడుగులు వెయ్యసాగాడు.

నల్లతాచు పడగలు విప్పి ఆడుతూంది.

దాని శరీరం పూర్తిగా కలుగులోంచి బయటికి వచ్చేసింది.

పాములవాడి నాగస్వరానికి బద్ధురాలైనట్లు దాని శరీరంలో కదలికలు మొదలయ్యాయి.

పాటకి పరవశిస్తున్నట్లు దాని పడగ ఆడుతూంది.

పాముల సర్పయ్య నాగస్వరాన్ని దాని పడగముందు దగ్గరగా పెట్టి పాడుతున్నాడు.

బూరా ఎటు తిరిగితే దాని పడగ అటు తిరుగుతూంది.

నల్లతాచు పాములవాడినే చూస్తూంది.

పాములవాడు నల్లతాచునే కళ్ళల్లో కళ్ళు పెట్టి చూస్తున్నాడు.

సర్పయ్య చేతిబూరాలోని పాటలో నాగుల్ని పరవశింపచేసే మైమరపు వుంది.

వాడి చూపులో వశీకరణ వుంది. నిశ్శబ్దంగా పఠించే మంత్రంలో పాముల్ని బంధించే శక్తి వుంది.

ఈ మూడు కల్సి ఆ పగబట్టిన నల్లతాచుని పరవశింప చేస్తున్నాయి.

ప్రతి ఒక్క గొప్పవాడిలోనూ ఏదో ఒక చిన్న బలహీనత వుంటుంది.

ఆ బలహీనత ఆ గొప్పతనాన్ని పడగొడుతుంది.

తాచు భయంకరమైన జంతువు. కాలకూట విషం కక్కుతుంది.

అయినా దాని బలహీనత నాగస్వరం.

ఇప్పుడు ఆ స్వరం సర్పయ్య చేతిలో వుంది.

అందుకు పాము చెప్పినట్టు ఆడుతోంది.

పాముల సర్పయ్య పై స్థాయికి పోతూ నాగస్వరం వాయిస్తున్నాడు. పాము కళ్లల్లోకే చూస్తూ నెమ్మదిగా అడుగు వెనక్కి, బయటకు వేస్తున్నాడు.

నల్లతాచు ఆ పాటకి ఒడలుమరిచి శరీరాన్ని ఆడిస్తూ పడగవిప్పి నెమ్మదిగా కలుగులోంచి బయటికి వచ్చి పుట్టదాటి సర్పయ్య వైపుకి జరుగుతూ ఆడుతోంది.


సర్పయ్య అడుగులు వెనక్కి వెనక్కి వేస్తూ నాగబంధం ముగ్గు దగ్గరకి వచ్చి ఆగి రెట్టించిన వుత్సాహంతో బూరా వాయించటం మొదలుపెట్టాడు.

పాము అలికిన నేల మీంచి పాకుతూ నెమ్మదిగా పుట్ట దాటి నాగబంధం ముగ్గు దగ్గరికి వచ్చి ఆగిపోయింది.

ఒక్కసారి ఏదో జ్ఞాపకం వచ్చినట్లు నాలుకలు బయటికి సాచి పడగ విసిరింది.

"బుస్స్...బుస్స్......" మంటూ భయంకరంగా పూత్కారం చేసింది. అంతవరకూ నాగస్వరానికి సర్వం మైమరచిపోయిన తాచు ఒక్కసారి ఆ మైమరపు నుంచి వాస్తవంలోకి వచ్చినట్లు పడగవిప్పి బుస్సన పూత్కారం చేస్తూ, తల తిప్పి భూషణం కేసి చూస్తూ కసిగా కోరలు సాచింది.

సరిగ్గా అదేసమయంలో పాముల సర్పయ్య మంత్రాన్ని పఠిస్తూ నాగవశీకరణ మూలికని పట్టుకుని తాచు చుట్టూ నెమ్మదిగా తిప్పుతూ



మళ్లీ ఎడంచేత్తో పాంబూరా అందుకుని నోటి దగ్గర పెట్టుకున్నాడు.

ఆ మూలిక ప్రభావంతో తాచు తిరిగి భూషణంమీంచి చూపు తిప్పి సర్సయ్య పాటకి పరవశించసాగింది.

సర్సయ్య చేతుల్లో కదులుతున్న నాగస్వరానికి అనుగుణంగా పడగ కదిలించసాగింది.

పాముల సర్సయ్య మూలిక అలాగే పట్టుకొని, నాగస్వరం ఆపకుండా పాము చుట్టూ తిరుగుతూ, మధ్యమధ్య ఒడుపుగా పాముని, నాగబంధం ముగ్గులోకి తొయ్యసాగాడు.

నాగస్వరానికి మైమరచిన తాచు సర్సయ్య తనని చెయ్యిపట్టి ముగ్గులోకి తొయ్యటం గమనించటంలేదు.

సర్సయ్య తనచుట్టూ గుండ్రంగా తిరుగుతుంటే పాము కూడా అతనికి అభిముఖంగా తల తిప్పుతూ నాట్యం చెయ్యసాగింది.

అలా తిరుగుతూ తిరుగుతూ అంగుళం అంగుళం జరుగుతూ తాచు ఏ విధమైన ప్రతిఘటన లేకుండా నాగబంధం ముగ్గులోకి వచ్చింది!

అంతే!

తాచు మంత్రానికి పూర్తిగా బద్ధురాలు అయిపోయింది.

ముగ్గులోకి దిగిపోయింది.

ఇప్పుడు అది కాలకూట విషంకక్కే నల్ల తాచు కాదు.

ఒక గాలి తీసిన తోలుతిత్తి.

సర్సయ్య ఒక్కసారిగా నోటి ముందు నుంచి బూరా తీసి 'జై నాగరాజా' అంటూ ఒక్కకేకపెట్టి రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ నాగస్వరం ఊదటం మొదలుపెట్టాడు.

దాంతోపాటే కాస్త దూరంలో కూర్చున్న సర్సయ్య కొడుకు నాగన్న లేచి చేతిలోని తోలు డప్పుని తండ్రి పాటకి అనుగుణంగా వాయించటం మొదలుపెట్టాడు.

నాగబంధం ముగ్గులో నల్లతాచు చుట్టలు చుట్టుకుని అలాగే పడగ విప్పి నిశ్చలంగా వుండిపోయింది.

ఇప్పుడు అది పూర్తిగా మంత్రానికి బద్ధురాలు అయిపోయింది.

నాగస్వరానికి పరవశించి పడగ వూపటానికి కూడా సర్సయ్య అనుమతి కావాలన్నట్లు దీనంగా సర్సయ్య మొఖంలోకి చూస్తోంది.

అలా పది నిమిషాలు గడిచిన తరువాత సర్సయ్య చేతిలోని మూలికతో పాము చుట్టూ మూడుసార్లు తిప్పి, తన దగ్గరవున్న కమండలం లోంచి మంత్రజలాన్ని ధానిమీద చిలకరించాడు. గర్వంగా చిరునవ్వుతో భూషణం కేసి చూస్తూ చేతిలోని పాంబూరాతో నల్లతాచుని ముగ్గులోంచి బయటికి నెట్టాడు. కాని పాము ప్రతిఘటిస్తున్నట్లు ముగ్గులోంచి బయటికి రాలేదు. లోలోపలే ముడుచుకుంది.



## ప్రపంచసుందరి

ఒక వైపు అందాల పోటీలను విమర్శిస్తూనే మరో వైపు భారీయెత్తున ఈ పోటీలను నిర్వహిస్తూ వుండటం, ఈ పోటీల్లో అనేకమంది తమ ఒంపుసొంపుల్ని చూపించటం మనం చూస్తూనే వున్నాం. ఇది యిలా వుండగా ప్రపంచ సుందరిగా ఎన్నికైన ఘనత మన దేశానికి చెందిన రీటాఫారియాకు దక్కుతుందట. ఆమె 1966 లో ఈవ్స్ వీక్లీ నిర్వహించిన మిస్ ఇండియా పోటీల్లో మనదేశ సుందరిగా ఎన్నికైంది. ఆ తర్వాత లండన్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో ఈమే ప్రపంచసుందరిగా ఎన్నికైందిట. అంటే ప్రపంచ సుందరిగా ఎన్నిక కావాలంటే ఫోటోలో మాదిరిగా వుండాలేమో?

భూషణంతోపాటు చుట్టూ చేరిన జనం కూడా ఆ అద్భుతాన్ని చూసి నోరెళ్ళబెట్టారు.

అంతవరకూ ఆ పాముని చూస్తూ గజగజా వణికిపోయిన భూషణం కాస్త వూపిరి వచ్చినట్లు కదిలాడు.

సర్సయ్య నవ్వుతూ "ఇంక భయం లేదు దొరా! లెగుండ్రి! ఇప్పుడు యిది పాము కాదు. తాడు. దీన్ని బుట్టలో పెట్టమంటారో, సంపెయ్యమంటారో సెప్పండ్రి" అన్నాడు గర్వంగా.

భూషణం ఖంగారుగా చూశాడు.

"ఇంకా బుట్టలో ఎందుకురా.....సంపెయ్యక" అన్నాడు.

"ఏదైనా ఒకటే దొరా! కాని సంపటం ఎందుకు దొర. కోరలు పీకి ఆడించుకుంటా!"

"ఓరి నీ దుంపదెగ! ముందు దాన్ని సంపరా" గావుకేక పెడుతూ కర్ర అందించాడు.

కర్ర అందుకుంటూ ముగ్గులోని పాము కేసి యాధాలాపంగా చూసిన పాముల సర్సయ్య అదిరిపడినట్లు అడుగు వెనక్కువేశాడు.

సరిగ్గా అదే సమయంలో ఒక అద్భుతం జరిగింది.

అంతవరకు తోలుముక్కలా పడివున్న తాచు ఒక్కసారి సర్రున తోక మీద లేచి పడగ విప్పి, విస్సురుగా 'టప్'మని నేలకి కొట్టుకుంది.

అలా మూడుసార్లు వెంటవెంటనే పడగని నేలకి టపటప కొట్టుకుంది.

మూడవ దెబ్బకి దాని పడగ పూర్తిగా చితికి నజ్జునజ్జు అయిపోయింది.

నాగ బంధం ముగ్గు అంతా నల్లతాచు నెత్తురుతో తడిసిపోయి ముగ్గు కరిగిపోయింది.

పాము క్షణంలో విగతజీవి అయ్యింది.

కొద్ది క్షణాలముందు పడగ విప్పి తోక మీద లేస్తూ అందంగా నాగనృత్యం చేసిన తాచు నిర్జీవం అయిపోయింది.

పాముల సర్సయ్యతోపాటు భూషణం తదితరులు ఆ దృశ్యాన్ని చూస్తూ దిగ్భ్రాంతిగా నిల్చుండిపోయ్యారు.

భూషణం గభాల్న దూకినట్లు పాము దగ్గరకి వచ్చి "ఏందిరా యిది?" అన్నాడు గాభరాగా.

పాముల సర్సయ్య నోట మాట పడిపోయిన వాడిలా నీళ్లుకారిపోతూ రెండు చేతులూ జోడించి మోకాళ్లమీద ఒంగుతూ చచ్చిపడి వున్న నల్లతాచు ముందు మోకరిల్లాడు.

"ఏందిరా సర్సిగా యిది?" భూషణం మళ్లీ ఖంగారుగా అడిగాడు.

సర్సయ్య వేదాంతిలా అన్నాడు.

"ఏముంది దొరా! ఇది నల్లతాచు. దాని పడగమీది నాగముద్ర చూస్తిరి కదా? ఇది దేవజాతి సర్పం దొరా! దానికి రోషం ఎక్కువ. పగబట్టిందంటే కాటు వెయ్యక మానదు. పగ తీర్చుకోలేకపోయింది......యిదుగో......యిట్లనే పడగ నేలకి కొట్టుకొని విషం కక్కుకొని చస్తుంది దొరా."

"అ.....ట్ల.....నా.....రా?"

"అవును దొరా. నాతాన వున్న నాగ వశీకరణ మూలిక తిరుగులేనిది. మణి గొప్ప మహత్తుగలది. మంత్రం మరింత పట్టున్నది.

అందుకే పాము లొంగిపోక తప్పలేదు.

పగబట్టిన మడిసి ఎదురుగానే వున్నా సంపలేనని, పగ దీర్చుకోలేనని తెల్సుకొని రోషంతో అదే తన పడగని నేలకి కొట్టుకొని చచ్చిపోయింది దొరా. నాగజాతిలోని గొప్పదనమే అది" అంటూ చేతులు జోడించి తలని భూమికి ఆన్చాడు సర్పయ్య.

పొట్ట కూటికోసం పాముల్ని పట్టే, కోరలు పీకి, విషం పిండే క్రూరుడే అయినా సర్పజాతి దేవలోకానికి చెందినదని నమ్మే మనిషి సర్పయ్య.

అందుకు మంత్ర తంత్రాలకి అవి లొంగుతాయని వాదిస్తాడు. ఆ నల్లతాచు రోషానికి, మృతికి జోహారులందిస్తున్నట్లు సర్పయ్య కళ్ళ నిండా నీళ్ళూరాయి.

చుట్టూ మూగిన ఊరి ప్రజలు కూడా దిగ్భ్రాంతులైనట్లు బొమ్మల్లా చూస్తూ నిల్చుండిపొయ్యారు.

అప్రయత్నంగా అందరిహస్తాలు ముకుళించుకున్నాయి.

భక్తి భావంతో వారి హృదయాలు పులకరించాయి.

పాము మరణంతో భూషణంకి ఏనుగెక్కినంత ఆనందంగా వుంది.

వెయ్యి జ్యోతుల కాంతిలో ముఖం వెలిగిపోతూంది. లోకాల్ని జయించిన వీరుడిలా

## పాము పగ

రీవిగా మీసం మెలివేస్తూ విగతజీవియైన పాముకేసి నిర్లక్ష్యంగా చూస్తున్నాడు.

అంతవరకు పాము కాటుతో భూషణం మరణం ఖాయం అనుకుంటున్న ఊరి ప్రజలు పామే మరణించటంతో నిర్విణ్ణులయ్యారు.

జలగలా ఊరిని పట్టి పీడిస్తున్న భూషణం పీడ పాముకాటుతో విరగడై పోతుందని ప్రతి ఒక్కరూ లోలోన సంతోషించారు. కాని

### అసలు రంగు

అమ్మాయి రూపవతీ గుణవతీ
అయితేచాలు! కట్నానికి గుడ్‌బై!!
అని ఆదర్శాలు వల్లించే అబ్బాయి
అసలురంగు తెలిసేదల్లా-
కావుగాని కొచ్చిన అమ్మాయి
చిత్రహింసలు భరించలేక
అగ్గిపుల్ల- కిరోసిన్ డబ్బాని
ఆశ్రయించినపుడే! పత్రికల్లో
సంచలనవార్తకి చోటిచ్చినపుడే!!

-'జ్వాలా'గోపీనాథ్

వాళ్ల ఊహలు తారుమారు అయ్యాయి.

అందుకే-

మృత్యువుని జయించి రీవిగా మీసం మె[illegible] వేస్తున్న తమ గ్రామపెద్ద భూషణం దొ[illegible] కేసి ఎవ్వరూ చూడటంలేదు. ప్రశంసించట[illegible] లేదు.

నల్లతాచు మరణం వాళ్లని కదిల్చివేసింది గుండెలు నీరయినట్లు అలా దిగ్భ్రాంతిగ పాముకేసి చూస్తూ వుండిపొయ్యారు.

ఇప్పుడది వాళ్లకి పాములా కాక ప[illegible] పాపలా కనిపిస్తుంది. వాళ్ళ చూపుల నిండ దైన్యం నిండిపోయింది.

ఎన్నో కుటుంబాలని కూల్చివేసి వా[illegible] ఉసురు పోసుకుంటున్న భూషణం బ్రతికాడు

"కాని రోషంవున్న ఒక విషసర్పం. ఆ[illegible] క్రూరుడి చేతిలో చావటం యిష్టంలేక నిజా[illegible] యితీతో ఆత్మార్పణ చేసుకొంది. నిజంగా పాము దేవలోకానికి చెందినదే" అన్న భావ[illegible] వాళ్ల చూపులనిండా ద్యోతకమవుతోంది.

ఉన్నట్లుండి గుంపులో నుంచి కదలి[illegible] వచ్చింది.

మరుక్షణం -

"నాగరాజుకి జై....." అన్న నినాదా లతో ఆ బంజరు ప్రాంతమంతా మార్[illegible] మ్రోగింది.

(అయిపోయింది)




సులభముగా ఇంగ్లీష్ మాట్లాడుటకు
బాలాజీస్ ఈసీవే టు స్పీక్ ఇంగ్లీష్

విద్యార్థినీ, విద్యార్థులకు, ఇంగ్లీష్ చదివికూడ వ్యాకరణ సంశయముగలవారికి, వ్యాకరణ దోషములు లేకుండ సరళముగా ఇంగ్లీష్ మాట్లాడుటకు, వ్రాయుటకు, నేర్పించుటకు ఉపకరించే పుస్తకం. ఇంగ్లీష్‌లో ఎక్కువ పరిజ్ఞానము లేనివారికి తెలుగుద్వారనే వ్యాకరణబద్ధంగా ఇంగ్లీష్ నేర్చుకొనుటకు ఇది ఒక ఉత్తమ సాధనము. ఈ పుస్తకమును చదవడం ప్రారంభించగానే మీతోబాటు ఒక ఉపాధ్యాయుడు తోడున్నట్లే మీరు భావించగలరు!

పుస్తకము వెల: **22.00**

పోస్టుద్వారకోరేవారు రూ. **6.50** చేర్చి **M.O.** పంపండి.

**BALAJI PUBLICATIONS**
**103, PYCROFTS ROAD MADRAS-600 014**